మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 37 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 02 - ఫిబ్రవరి- 2025

దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రా.. అంటూ సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 01: తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ ఏం పీకలేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్.. ఒక్కటి గుర్తు పెట్టుకో... కేసీఆర్ పేరును నువ్వు కాదు కదా కాంగ్రెస్ తాత జేజెమ్మలు దిగివచ్చినా మరిపించలేరన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. రాసి పెట్టుకోండి రేవంత్‌ను ఓడ గొట్టేది పట్నం నరేందర్ రెడ్డి మాత్రమేనని ఆయన జోస్యం చెప్పారు. అంబేద్కర్ నేర్పించిన బోధించి.. సమీకరించు.. పోరాడు అనే గొప్ప సూత్రాన్ని కేసీఆర్ ఒంట పట్టించుకున్నారని గుర్తు చేశారు. అలా ప్రజలను సమీకరించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించి... అహింసా విధానంలో బీఆర్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని వివరించారు.

కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ

- కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్న వారిని అడగాలన్న కేటీఆర్
- కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును, నీ ప్రస్తుత గురువు తల్లిని అడుగు
- రేవంత్ కమీషన్ లేకుండా పాలన చేయాలన్న కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును అడుగు, నీ ప్రస్తుత గురువు రాహుల్ గాంధీ తల్లిని అడుగు" అన్నారు. వారి మెడలు వంచి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్నవారిని అడిగితే ఎలా ఉంటుందో చెబుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కర్ర లేకుండా నిలబడతారని, కానీ రేవంత్ రెడ్డి మొదట కమీషన్ లేకుండా పాలించాలని వ్యాఖ్యానించారు.

దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా.. బడ్జెట్‌పై హరీష్ విమర్శలు

- దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు.
- బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా?
- కేంద్రం మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

తెలంగాణకు చోటు లేదా..

"2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,

ఏపీ వెయిట్ లిఫ్టర్ కు చంద్రబాబు అభినందనలు

- ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలు
- సత్తా చాటుతున్న ఏపీ వెయిట్ లిఫ్టర్లు
- నిన్న పురుషుల 67 కిలోల కేటగిరీలో నీలం రాజుకు స్వర్ణం
- నేడు మహిళల 71 కిలోల విభాగంలో పల్లవికి గోల్డ్ మెడల్

ఉత్తరాఖండ్ లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్లు సత్తా చాటుతున్నారు. నిన్న పురుషుల విభాగం 67 కిలోల కేటగిరీలో

నేడు వార్షిక బడ్జెట్ ప్రకటించిన కేంద్రం

- ఏపీకి కేటాయింపులపై రోజా స్పందన
- పవన్ గతంలో చెప్పిన మాటలను ఇప్పుడెందుకు చెప్పలేకపోతున్నాడంటూ ట్వీట్

నేడు కేంద్ర బడ్జెట్ ప్రకటించిన నేపథ్యంలో, ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా స్పందించారు. ఆమె డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు.

సీనియర్ హీరోల్లో వెంకటేష్ సరికొత్త రికార్డు

- తదుపరి చిత్రం కోసం వెంకీ పారితోషికం రూ.25 కోట్లు
- రూ.300 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం'

తెలుగు సినిమా అగ్ర నటులుగా, సీనియర్ హీరోలుగా పరిగణించబడే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జునల మార్కెట్, ఫ్యాన్ ఫాలోయింగ్ నేటి హీరోలతో పోల్చుకుంటే ప్రత్యేకం. ఈ నలుగురు హీరోలకు కూడా

ఏపీకి అదిరిపోయే శుభవార్త... కేంద్రమంత్రి కీలక ప్రకటన

- బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద కేంద్రప్రభుత్వం వరాల జల్లు కురిపించింది.
- మొత్తం రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టారు.
- ప్రతి ఇంటికీ తారునీరు అందిచాలన్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల అని

ఇది సీఎం చంద్రబాబు పవర్..

- 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలన సాగింది.
- ప్రతి ఏటా కేంద్రం సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతూనే ఉంది.
- పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబును ఇటీవల కలిసి తన ఆసక్తిని వివరించింది.
- చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఆంధ్రప్రదేశ్ దశ తిరిగిపోయిందని

ఢిల్లి: కెంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు కేటాయింపు జరిగింది. ఈ కేటాయింపులపై ప్రతిపక్షాలు తమదైన శైలిలో ఇప్పటికే విమర్శలు ఎక్కుపెడుతోన్నాయి. ఇందుకు కారణం ఏపీకి జరిపిన కేటాయింపులే అని చెప్పొచ్చు. మరి అలాంటి వేళ.. గతేడాది.. అంతకు ముందు ఏడాది.. ఇంకా చెప్పాలంటే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన నిధుల లెక్క ఇప్పటి లెక్కలను బేరీజు వేస్తూ విశ్లేషకులు తమదైన శైలిలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా కేంద్రం సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతూనే ఉంది. మరి ఆ సమయంలో ఆ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఏమైనా నిధులు కేటాయింపులు జరిగాయా? అంటే లేదని రాజకీయ విశ్లేషకులు నొక్కి చెబుతున్నారు. మరీ ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలన సాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ సంక్షేమంపై పెట్టిన శ్రద్ధ..

దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి.. 140 కోట్ల ప్రజల ఆకాంక్షల బడ్జెట్

- కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు.
- దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

న్యూఢిల్లీ: ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్..

- 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.
- శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు.

వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్.. పవన్ కల్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్

- రాజకీయ అవసరాల కంటే దేశ ప్రజలే ముఖ్యమనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం
- మన దేశాన్ని నిలపడానికి వికసిత్ భారత్ విజన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని చెప్పుకొచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగిందని



అమరావతి: 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతన మన దేశాన్ని నిలపడానికి వికసిత్ భారత్ విజన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉందని అన్నారు. రాజకీయ అవసరాల కంటే దేశ ప్రజలే ముఖ్యమనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనిపించిందని తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా 2025-26 బడ్జెట్‌పై పవన్ కల్యాణ్ స్పందించారు. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని చెప్పుకొచ్చారు.

ఆ ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్ ఊపిరిపోసింది: మంత్రి సవిత

- బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయింపుపై మంత్రి సవిత హర్షం వ్యక్తం
- దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసేలా వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యం
- సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయించారని మంత్రి సవిత
- రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని

అమరావతి : కేంద్ర బడ్జెట్‌పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయింపుపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌లకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ఉక్కు, పోలవరానికి ఈ బడ్జెట్ ఊపిరిపోసిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసేలా వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యం ఇచ్చేలా ఈ బడ్జెట్ ఉందని వివరించారు. సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా, యువతకు

ఆ ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్ ఊపిరిపోసింది: మంత్రి సవిత

ఉపాధి అవకాశాలు అందించేలా కేంద్ర బడ్జెట్ ఉందని మంత్రి సవిత పేర్కొన్నారు.

ప్రజల అకాంక్షలను నెరవేర్చేలా కేంద్ర బడ్జెట్: మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజల అకాంక్షలను నెరవేర్చేలా కేంద్ర బడ్జెట్ ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌కు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు కొత్త ఊపిరి నిచ్చేలా నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి, నేచురల్ ఫార్మింగ్‌కు, విశాఖ పోర్ట్‌కు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం సంతోషకరమని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా, రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలనలో అన్ని రంగాల్లో నిర్వీర్యం అయిపోయిన రాష్ట్రాన్ని ఆదుకునేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించిన ప్రధాని మోదీకి మంత్రి అనగాని సత్యప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు: మంత్రి వాసంశెట్టి సుభాష్

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై ఏపీ కార్మిక, ఫ్యాక్టరీ, బాయిలర్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కోడలు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. గ్రామీణ అభివృద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని చెప్పారు. వైసీపీ పాలనలో ఏపీకి అప్పు పరపతిని(ఎఫ్.ఆర్.బీ.ఎం) జీరోకు చేర్చారని అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాలా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారని గుర్తుచేశారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి..
140 కోట్ల ప్రజల ఆకాంక్షల బడ్జెట్

అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తుమని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు.

2025: విజనరీ బడ్జెట్.. నిర్మలమ్మపై కేంద్ర మంత్రులు, సీఎంల ప్రశంస

ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పెంచడంపై మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్దన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుందని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని తెలిపారు.ం

ఏపీ వెయిట్ లిఫ్టర్ కు చంద్రబాబు అభినందనలు

రాష్ట్రానికి చెందిన కె. నీలం రాజు స్వర్ణ పతకం సాధించగా... నేడు మహిళల విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన ఎస్. పల్లవి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. కంగ్రాచ్యులేషన్స్ పల్లవి... అని అభినందనలు తెలిపారు. విజయనగరం నుంచి వచ్చిన మన రాష్ట్ర పుత్రిక... 71 కిలోల విభాగంలో స్వర్ణం గెలిచింది అని వెల్లడించారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.

సీనియర్ హీరోల్లో వెంకటేష్ సరికొత్త రికార్డు

ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి గుర్తింపు ఉంది. నేటి తరం హీరోలతో పోల్చుకుంటే ఈ హీరోలు ఎంచుకునే సినిమాల కథలు కూడా భిన్నంగానే ఉంటాయి. ఇక పారితోషికాల విషయాల్లో కూడా నేటి తరం యువ స్టార్ హీరోలతో కంపేర్ చేస్తే మోస్ట్ ఫ్రెండ్లీ రెమ్యూనరేషన్స్ అందుకుంటారు. అయితే ఇప్పుడు ఈ జాబితాలోని వెంకటేష్ ఏకంగా తన తదుపరి చిత్రం కోసం రూ.25 కోట్ల పారితోషికం అందుకోబోతున్నారని సమాచారం. ఇటీవల ఆయన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. వెంకటేష్‌కు ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్‌బస్టర్ విజయంగా నిలిచింది. రూ. 60 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం ఏకంగా రూ.300 కోట్ల రూపాయల వసూళ్లను సాధించిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే 'సంక్రాంతి వస్తున్నాం' చిత్రం వరకు 10 నుంచి 12 కోట్ల రెమ్యూనరేషన్‌ను అందుకున్న ఈ దగ్గుబాటి హీరో తన తదుపరి చిత్రానికి రూ.25 కోట్లు తీసుకుంటున్నాడని తెలిసింది. 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో తెలుగు సీనియర్ హీరోల్లో తొలిసారిగా రూ.300 కోట్ల వసూళ్లను సాధించిన హీరోగా వెంకటేష్ కొత్త రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు.

నేడు వార్షిక బడ్జెట్ ప్రకటించిన కేంద్రం

గతంలో వైసీపీ ఎంపీలను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ఏమన్నాడో ఓసారి గుర్తుచేసుకుందాం అంటూ రోజా ట్వీట్ చేశారు. "రెండు కారం ముద్దలు తినండి... మరో రెండు కారం ముద్దలు ఒంటికి పూసుకుని పౌరుషం తెచ్చుకుని కేంద్రాన్ని నిలదీయండి అని పవన్ అన్నారు. అప్పట్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో ఉంది. అయినప్పటికీ కూడా వైసీపీ ఎంపీలు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విభజన హామీలు... మొదలైన వాటిపై డిమాండ్ చేస్తూనే వచ్చారు. అయితే, ఇప్పుడు ఏపీకి చెందిన టీడీపీ, జనసేన పార్టీల ఎంపీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఊతకర్రల సాయంతో నడుస్తోంది. మరి, గతంలో చెప్పిన మాటలనే పవన్ కల్యాణ్ ఇప్పుడెందుకు చెప్పలేకపోతున్నాడు?" అంటూ రోజా ప్రశ్నించారు.

కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో రేవంత్ రెడ్డికి పోలిక ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ అని చురక అంటించారు. టిక్కెట్ లేకుండానే లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. తప్పిదారి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పైసా తీసుకురాని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జాతీస్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెరో ఎనిమిది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అన్నారు. ఇతర రాష్ట్రాలకు నిధుల వరద పారిందన్నారు. బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నందునే బడ్జెట్‌లో రెండోసారి కూడా చిల్లిగవ్వ రాలేదన్నారు. జాతీయ పార్టీలను గెలిపిస్తే నిండా ముంచారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లింది నిధులు తెచ్చేందుకు కాదని తేలిపోయిందన్నారు.

వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్..

రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని వివరించారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించిందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుందని.. 2019-24 మధ్య రాష్ట్రం పాలన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని ఎదుర్కొందన్నారు. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్..

మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు రుణాల రికవరీ రూ. 29 వేల కోటు

మొదటి పేజీ తరువాయి

ఇది సీఎం చంద్రబాబు పవర్..

పాలనపై పెట్టలేదనే అపవాదు ఉంది.

ఢిల్లీ వెళ్లిన దాఖలు లేనే లేవు..

వాస్తవానికి కేంద్ర బడ్జెట్‌కు ముందు రాష్ట్రంలో ప్రతి ఏడాది బడ్జెట్ ప్రిపరేషన్ జరుగుతోంది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసి.. రాష్ట్ర ప్రాధాన్యతను వివరించిన దాఖలాలు లేనే లేవని ఈ సందర్భంగా విశ్లేషకులు బల్లగుద్ది మరి చెబుతున్నారు. అందుకే.. గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఏ ఒక్క ప్రాజెక్ట్ సైతం కేంద్ర బడ్జెట్‌లో కేటాయించలేదని లెక్కలు చెబుతున్నాయని వారు గుర్తు చేస్తున్నారు.

పథకాలకు భారీ కేటాయింపులు.. అవి ఎంతెంత అంటే ?

ఇది చంద్రబాబు క్రెడిబిలిటి..

అదీ కాక గత ప్రభుత్వ హయాంలో దశాబ్దాలుగా ఉన్న పరిశ్రమలే పెట్టి బేడా సర్దుకొని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. పక్క రాష్ట్రానికి తరలిపోయిన అమర్ రాజా సంస్థే అందుకు అత్యుత్తమ ఉదాహరణగా చూడొచ్చు. 2014 - 2019 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన లూలూ సంస్థ సైతం.. ఆ తర్వాత.. అంటే సీఎం వైఎస్ జగన్ పాలనలో తన నిర్ణయాన్ని మార్చుకొని తమిళనాడుకు వెళ్లిపోయింది. అయితే ఇదే సంస్థ యాజమాన్యం తాజాగా మళ్లీ విశాఖపట్నం, తిరుపతి, విజయవాడల్లో పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబును ఇటీవల కలిసి తన ఆసక్తిని వివరించింది. ఇది సీఎం చంద్రబాబుకు ఉన్న క్రెడిబిలిటీ ఫలితమనే చెప్పాలి.

మళ్లీ ఎన్‌కౌంటర్: భారీగా మావోయిస్టులు హతం

పెద్ద పెద్ద ప్రకటనే తప్ప..

ఈ విషయం పక్కనబెడితే.. వైఎస్ జగన్ సీఎం అయ్యాక.. మూడు రాజధానుల ప్రకటన చేయడం.. నాటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకొన్న పరిణామాలు అందరికి తెలిసినవే. మూడు రాజధానులపై పెద్ద పెద్ద ప్రకటనలు చేసిన జగన్.. కనీసం ఆ రాజధానుల కోసమైనా బడ్జెట్‌లో మాకు ఫలానా కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని కోరిన సందర్భాలు మచ్చుకైనా ఒక్కటి లేదని విశ్లేషకులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

ఏపీ జీవనాడికి ఊపిరి పోసిన నిర్మలమ్మ

విభజన హామీలు సైతం కేంద్రం దృష్టికి..

రాజధానుల సంగతి పక్కనపెడితే.. విభజన హామీలు సహా ఏపీకి సంబంధించి ఇతర ప్రయోజనాలనైనా అడిగిన పాపాన పోలేదంటూ జగన్ తీరును విశ్లేషకులు ఈ సందర్భంగా ఎండగడుతున్నారు. ఆయన నిర్వాకం కారణంగానే.. ఎన్డీయే సర్కార్ ప్రతి ఏడాది బడ్జెట్ ప్రవేశ పెట్టినా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రం మొండిచెయ్యి చూపుతూ వచ్చిందంటున్నారు. కానీ, చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఆంధ్రప్రదేశ్ దశ తిరిగిపోయిందని విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రానికి రావాల్సిన.. కావాల్సిన ప్రధాన అంశాలను సీఎం చంద్రబాబు.. ఎప్పటికప్పుడు స్వయంగా న్యూఢిల్లీ వెళ్లి కేంద్రం దృష్టికి తీసుకువెళ్తున్నారు. అంతేకాదు.. తన పార్టీ ఎంపీలతో ఆయన నిత్యం టచ్‌లో ఉంటున్నారు. కేంద్రానికి నివేదించిన రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు.. ఏ దశలో ఉన్నాయి.. అవి ఎప్పటికి పూర్తవుతాయంటూ వారి నుంచి ఆయన స్వయంగా వివరాలను సేకరిస్తున్నారు.

దావోస్‌లో..

అంతదాకా ఎందుకు.. ఇటీవల దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు, ఆయన కేబినెట్‌లోని మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్‌తోపాటు కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా పలు కంపెనీలతో ఏపీ ప్రభుత్వం పలు ఎంవోయూలు కుదుర్చుకొంది. తద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చారు. అనంతరం సీఎం చంద్రబాబు దావోస్ నుంచి భారత్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

దావోస్ నుంచి నేరుగా ..

అయితే, దావోస్ రిటర్న్ అయిన సీఎం చంద్రబాబు.. ఏపీకి రాలేదు. నేరుగా ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. బడ్జెట్ ప్రిపరేషన్‌లో తల మునకలైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా దావోస్ పర్యటనకు సంబంధించిన వివరాలను వారికి వివరించడమే కాకుండా.. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తగిన ప్రాధాన్యత

ఏపీకి అదిరిపోయే శుభవార్త...
కేంద్రమంత్రి కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

అమరావతి: కేంద్ర వార్షిక బడ్జెట్ (2025-26)ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ(శనివారం) ప్రకటించారు . మొత్తం రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టారు. శాఖల వారీగా చూసుకుంటే.. రక్షణ శాఖకు ఏకంగా రూ.4.91 లక్షల కోట్లు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణ శాఖకు రూ.2.66 లక్షల కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద కేంద్రప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఏపీకి ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు కేటాయించ్చింది. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొంది. విశాఖపట్నం పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నట్లు ప్రకటించింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. అయితే ఏపీకి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వడంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రజల తరపున నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లాజిస్టిక్ హబ్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని అన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ తారునీరు అందిచాలన్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల అని తెలిపారు. 2028 వరకు జల్ జీవన్ మిషన్ పొడిగింపుతో ఏపీకి ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పౌరవిమానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. వుడాన్ స్కీమ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని తెలిపారు. ఏపీలో అదనంగా మరో 7 ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయని రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు.

ఫలితాలు ఎలా ఉంటాయో ప్రజలు చూస్తున్నారని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

అమరావతికి వచ్చే నాలుగేళ్లలో కూడా నిధులు వస్తాయని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో జల్ జీవన్ నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. 2028 వరకు జల్ జీవన్ పొడిగింపుతో ఏపీకి మేలు జరుగుతుందని అన్నారు. ఏపీకి సముచిత న్యాయం చేసేలా టీమ్ వర్క్ చేస్తామని చెప్పారు. ఎంత వీలయితే అంత మొత్తంలో ఏపీకి నిధులు తెస్తామని అన్నారు.

దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రా..
అంటూ సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

మొదటి పేజీ తరువాయి

అయితే మన దేశంలో అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు పరిమిత చేసే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన దార్శనికతను హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ తదితర విశ్వవిద్యాలయాలు గుర్తించాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కేసీఆర్ చంటిపిల్లలా సాదుకున్నారని తెలిపారు. అలాగే పరిపాలన వికేంద్రీకరణ ఫలాలు.. ప్రజలకు అందించాలని ఆయన పరితపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా కేసీఆర్ నడిపించారని చెప్పారు. ఇక దేశ చరిత్రలో రైతు బంధు లాంటి పథకం ఇప్పటి వరకు రాలేదన్నారు. రైతు బంధు పథకం రూపంలో రైతులకు రూ. 73 వేల కోట్లు కేసీఆర్ వేశారని గుర్తు చేశారు. అయితే జనవరి 26వ తేదీ అనంతరం రైతు భరోసా టకీ టకీ మని వస్తుందని సీఎం చెప్పినా.. రాష్ట్రంలో ఎవరికీ ఇంత వరకు పడలేదన్నారు. టకీ టకీమని బంగారం పడటం లేదు.. కానీ సీఎం రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే మాత్రం తిట్ల పురాణమే వస్తుందంటూ వ్యంగ్యంగా అన్నారు. తాము అంతకంటే ఎక్కువ తిట్టగలమని.. కానీ తమకు సంస్కారం ఉందన్నారు. 71 ఏళ్ల మాజీ ముఖ్యమంత్రిని సంస్కారం లేని రేవంత్ రెడ్డి.. కట్టె పట్టుకుని నిలబడు అని అంటున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ ఆయన నిలబడుడే కాదు.. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని సైతం నిలబెట్టారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి దానిని.. దేశం ముందు సమున్నతంగా కేసీఆర్ నిలబెట్టారని వివరించారు. అసెంబ్లీకి రా అని కేసీఆర్‌ని అనడం కాదు.... దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా లగచర్లకు రా నీ సంగతేమిటో ప్రజలు చెబుతారన్నారు. లగచర్ల రైతులు, నల్లగొండ రైతుల కోసం ధర్నా చేస్తామంటే అనుమతి ఇవ్వనివ్వడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. త్వరలోనే తాము కొడంగల్‌కు వెళ్లి.. మీటింగ్ పెడతామని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వ హయాంలో రేవంత్ రాష్ట్రమంతా స్వేచ్ఛగా తిరిగి... తమని తిట్టాడని గుర్తు చేశారు. ఇక లగచర్ల కేసులో జైలుకు వెళ్లి వచ్చిన పలువురిని ఈ సందర్భంగా కేటీఆర్ సన్మానించారు. అయితే రైతు భరోసా, రుణమాఫీ విషయంలో రేవంత్ సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నాడంటూ మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో మొదట 49 వేలు కావాలని చెప్పిన రేవంత్.. రూ.12 కోట్లే మాఫీ చేశాడన్నారు. రాష్ట్రంలో చారానా కూడా రుణమాఫీ కాలేదని స్పష్టం చేశారు. రేవంత్ నువ్వు రాష్ట్రంలో ఎక్కడికి రమ్మన్న వస్తా... నీ సొంతూరు కొండారెడ్డిపల్లి రమ్మన్నా వస్తాను.. లేదంటే కొడంగల్ రమ్మన్నా వస్తానంటూ బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఏ గ్రామంలో అయినా వంద శాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా కాదు రాజకీయ సన్యాస్యం తీసుకుంటానంటూ సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. సీఎం హోదాలో ఇన్ని అబద్దాలు ఆడటం పదవికి తగదన్నారు. రాష్ట్రంలో రైతు కూలీలు అందరికి రూ.12 వేలు ఇచ్చామనడం పచ్చి అబద్దన్నారరు. అనుముల రేవంత్ రెడ్డి కాదు ఇకపై ఆయన పేరు అబద్దాల రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఆయన నోట్లోంచి అబద్దం తప్ప నిజం రాదని స్పష్టం చేశారు. రైతు భరోసా ఎప్పుడు వస్తుందో తెలియదన్నారు. రైతు బంధు కోసం రూ. 7,600 కోట్లు ఖజానాలో ఉంచితే.. నాడు రేవంత్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఆపించారని గుర్తు చేశారు. ఆరు నెలల ఆపి పార్లమెంట్ ఎన్నికలపుడు ఆ నగదు ఖాతాల్లో వేశారన్నారు. సంవత్సర కాలానికి ప్రతీ ఎకరానికి రైతుకు రూ.17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడని వివరించారు. ఓట్లప్పుడే కాంగ్రెస్ నేతలు దొరుకుతారని.. అవి అయిపోతే వారు దొరకరని ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికలప్పుడు ఉళ్లకు వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలంటూ ప్రజలకు కేటీఆర్ సూచించారు. ప్రతీ మహిళకు రేవంత్ రూ. 30 వేలు బాకీ ఉన్నాడని కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. రేవంత్ రెడ్డిది చిన్న గుణమన్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడునా నిలదీస్తామన్నారు. కొడంగల్ గిరిజనుడికి జైల్లో గుండెనొప్పి వస్తే

దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా.. బడ్జెట్‌పై హరీష్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు.. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? య

అంబకపల్లి గ్రామంలో బెల్ట్ షాపులపై దాడి చేసిన ఎస్ఐ

లింగాల : పులివెందుల రూరల్ సీఐ న్ వి,రమణ ఆదేశాల మేరకు లింగాల ఎస్ ఐ, మధుసూదన్ రావు మరియు వారి సిబ్బంది, కలసి ఉదయం 11 గంటల సమయంలో అంబకపల్లి గ్రామంలోని కొమ్మ, శివ గంగిరెడ్డి ఇంటి లో బెల్ట్ షాప్ లో మద్యంఅమ్ముతు:డగా దాడి చేసి 56 (180ఎంల్)మందు బాటిల్స్ ను పట్టుకుని, కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వారిని సోమవారం రిమాండ్ కు పంపుతున్నట్టు ఎస్ ఐ,మధుసూదన్ రావు తెలిపారు. పులివెందుల రూరల్ సీఐ,న్ వి,రమణ మాట్లాడుతూ ఏ గ్రామాలలో అయినా బెల్టు షాపులు పెట్టిన, సారా అమ్మిన, గుట్కాలు అమ్మిన, అనవసరమైన గొడవలకు పాల్పడిన,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసిన, మైనార్టీలు డ్రైవింగ్ చేసిన,హెల్మెట్ లేకుండా బైకు తోలిన, సీట్ బెల్ట్ పెట్టకుండా వాహనాల నడిపిన,ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమణ, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్కే వ్యాలీలో 08 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ట్రిపుల్ ఐటీ అధికారులతో కలిసి మొక్కలు నాటిన పూర్వ విద్యార్థులు

వేంపల్లి : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో చదివిన 08 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కంప్యూటర్ ల్యాబ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ కష్టసుఖాలను పంచుకున్నారు. వారి రాకతో ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఆవరణం కళకళలాడింది కంప్యూటర్ సెంటర్ దగ్గర మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీయూకేటీ రిజిస్టర్ అమరేంద్ర కుమార్ వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ,ఒంగోల్ డైరెక్టర్ భాస్కర్, శ్రీకాకుళం డైరెక్టర్ బాలాజీ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు మంచి సాంకేతిక విద్యను అందించడానికి ఆర్జీయూకేటీ స్థాపించబడిందని ఆర్జీయూకేటీ వలన పూర్వ విద్యార్థులు జీవితంలో స్థిరపడ్డారని కొత్త టెక్నాలజీలు కోర్స్ గైడెన్స్ ,ప్లేస్మెంట్స్ మొదలైన వాటిలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని పూర్వ విద్యార్థులను అభ్యర్థించారు . అనంతరం పూర్వ విద్యార్థులు తమ తమ గత అనుభవాలను ఒక్కొక్కరుగా పంచుకున్నారు మరియు వారికి విద్యను బోధించిన ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఉపాధ్యాయ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ప్రతి డిపార్ట్మెంట్ భవనాన్ని సందర్శించి తమ అనుభవాలను మెలకువలను క్యాంపస్లో ప్రస్తుతం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులతో అధ్యాపకులతో పంచుకున్నారు. ఆర్కే వ్యాలీ లలిత కళా విభాగం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను అలరించాయి ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ ఆర్కే వ్యాలీ మరియు ఒంగోలు అకాడమిక్ డీన్లు డాక్టర్ రమేష్ కైలాస్ మరియు రూపాస్ కుమార్ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎండి రఫీ, ఆర్జీయూకేటీ మరియు ఒంగోలు క్యాంపస్ లోని ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అడవి పందుల వల్ల జరిగిన పంటనష్టానికి రైతుకు ఆర్థిక సాయం...

నగదును అందించిన ఫారెస్ట్ రేంజర్ బాల సుబ్రహ్మణ్యం.

వేంపల్లి : వేంపల్లి గ్రామానికి చెందిన రైతు సువర్ణ తనకున్న వ్యవసాయ భూమి లో అరటిపంటను సాగు చేశారు. అయితే అడవి పందుల దాడితో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.విష్యం తెలుసుకున్న వేంపల్లి ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది ఇచ్చిన నివేదిక ప్రకారం ఉన్నతాధికారులకు పంపి రైతుకు న్యాయం జరిగేలా చేశారు. నష్టపోయిన రైతుకు 90,270 రూపాయాల ఆర్థిక సాయం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మంజూరు చేశారు. ఆ నగదును ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఖాదర్ జిలానీ, బీట్ ఆఫీసర్ శివమోహన్ రెడ్డి, లు డిడి రూపంలో రైతుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన ఫారెస్ట్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు

ఇది సామాన్యుల బడ్జెట్

భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్

వేంపల్లి : సామాన్యులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ దేశంలో 12 లక్షల వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు.రైతులకు ప్రత్యేక రుణాలతో పాటు స్వల్ప కాలిక రుణాలు 3లక్షల నుంచి 5లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 5 లక్షల వరకు పెంచబడిందని చెప్పారు. లకిచ్చే రుణాలు ఐదు కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది నుండి 10లక్షల వరకు క్రెడిట్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వచ్చే నాలుగు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ల్ నిధులు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. కూటమి తో ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు కలుగుతుందని అన్నారు.సబ్ కె సాత్ సబ్ కె వికాస్ అందరి అభివృద్ధి కొరకు అందరిని కలుపుకుని అందరికి మేలు కలిగేలా బడ్జెట్ రూపాపొందించడం జరిగిందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వం

వేంపల్లె : రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలోని ముల్లా వీధిలో పీరా అనే వ్యక్తి చనిపోవడంతో అతనికి వచ్చే ఫించన్ ను అతని భార్య మైమున్ కు మంజూరు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఫించన్ పంపిణీలో భాగంగా మైమున్ అనే మహిళకు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు మాటలతో కాకుండా చేతలతో చూపిస్తున్నాడని అందుకు నిదర్శనం భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఫించన్ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఫించన్ మంజూరు చేసిందని చెప్పారు. వెంటనే ఫించన్ మంజూరు చేయడం వలన మైమున్ అనే మహిళకు ఫించన్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. గతంలో లాగ కాకుండా వితంతు ఫించన్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని చెప్పారు. చెప్పింది చేయడం సిఎం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. ఈ ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రాము, జబిబుల్లా పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అబద్ధపు ప్రచారం చేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ - ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

పరకాల : సోషల్ మీడియా సెంటర్ ద్వారా ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఫామ్ హౌస్ పాలన- గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే, మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, టిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహా హక్కు లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని, కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని, కెసిఆర్ కుటుంబ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రపంచంలోనే తప్పుడు వాగ్దానాలతో మోసపుచ్చారని ఇది జగమెరిగిన సత్యమని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజలను నట్టేట ముంచిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ సంవత్సరం తర్వతా బయటకు వచ్చి ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఉసురుపోసుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు. అర్హులైన వారి లిస్టు ప్రజల ముందు పెట్టి, ప్రాధాన్యత క్రమంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని, విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని అని, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు

నల్లబెల్లి : నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నాగరాజు యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కంచె రవి,రఘువీర్,పోరిక వినయ్,అడ్డా అశోక్, గణేష్,గుగులోతు పవన్, మూడు సురేష్ బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో శుక్రవారం రాత్రి లిభారతీయ జనతా పార్టీలో చేరారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పేద,మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నర్సంపేట నియోజకవర్గంలో యువత పెద్దఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు.దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బీజేపీలో నియోజకవర్గ యువత చేరాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అమలు కానీ హామీలతో అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏఒక్క హామీని అమలు చేయకుండా పబ్బం గడుపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పథకాల్లో నరేంద్ర మోదీ గారు ప్రవేశ పెడుతున్న పథకాలే ఎక్కువగా ప్రజలకు చేరువయ్యాని,మోడీ గారి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తల పై ఉందన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ యువతకు పెద్దపీట వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తుందని కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు వల్లే పార్వతలు, ఈర్ల నాగరాజు,సుధాగాని ప్రమోద్,దికొండ సునీల్ పాల్గొన్నారు.

మరోసారి తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్

కేంద్ర బడ్జెట్ పై స్పందించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ : పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు.ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించక పోవడం తీవ్ర అన్యాయం. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు. బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని వరంగల్ (మామూనూర్) ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం. వీటి విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతి పత్రమిచ్చి కోరడం జరిగినది. అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయం. పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హోదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం. బీఆర్ఎస్ కొన్నేళ్ల్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐ ఐ ఎం), మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ ఐ ఐ టి)లు, సైనిక్ స్కూల్స్,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం. ఈ బడ్జెట్ లో రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం. నిర్మలమ్మకు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్ లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరం అని వద్దిరాజు రవిచంద్ర (రాజ్యసభ), బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ విచారం వ్యక్తం చేశారు.

కన్నుల పండువగా మార్కండేయ జయంతి

- ముఖ్య అతిథులుగా పద్మశాలి రాష్ట్ర, జిల్లా నాయకులు

ఆత్మకూర్ : పద్మశాలి కులదైవం భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. శనివారం పద్మశాలి సేవా భవనంలో వేద బ్రాహ్మణులచే మంత్రోచ్చరణల మధ్య భక్త మార్కండేయుని ఆహ్వానించి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు మార్కండేయ పూజా విధానాన్ని కన్నుల పండుగలా ఆద్యాంతం వీక్షించి తన్మయత్వం చేందారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ దుబాసి శివశంకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశుకంటి రాజేందర్, జిల్లా యూత్ అధ్యక్షులు బిల్లా యాదగిరి, హాజరయ్యారు. అనంతరం మార్కండేయకు మహా నైవేద్యంగా సమర్పించిన మహా అన్న ప్రసాదాన్ని వచ్చిన భక్తులందరూ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులను మండల అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడు, కుల సంఘంపెద్దలు సన్మానించారు. అనంతరం భక్త మార్కండేయ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం లో సంఘసభ్యులు, కులసంఘ పెద్దలు మహిళలు, యూత్ సభ్యులు కోలాటలతో డిజియో పాటలతో, నృతాలు చేశారు.ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి అధ్యక్షుడు వెల్దే వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు పాపని రవీందర్, చిమ్మని దేవరాజ్, మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్,యూత్ అధ్యక్షుడు మార్త రంజిత్, పద్మశాలి గ్రామ కులస్తుల అధ్యక్షుడు వడ్డేపల్లి వేణు, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్తా కేదారి, ఉపాధ్యక్షుడు జాగిలపు శంకర్,కుల సంఘ పెద్దలు చిందం నరేందర్, పాపని రవీందర్, వెంగలదాసు వెంకట్ నర్సు, వెల్దే లక్ష్మణ్ అల్వాల రవి, కొంపెల్లి రవీందర్, వెలిదె అయోధ్య, మార్త కిషోర్, వెల్దె లక్ష్మణ్ , వెల్దే సుదర్శన్,వెల్దే కపిల్ తదితరులు పాల్గొన్నారు.

యోగాలో గోల్డ్, కరాటేలో సిల్వర్ మెడల్ సాధించిన పెద్దకొడపాక వాసి

హైదరాబాద్ పి టి ఓ హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తున్న తడక శంకరయ్య.

టీజి పోలీస్ గేమ్స్ లో సత్తా చాటిన శంకరయ్య గౌడ్.

పరకాల : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన తడక శంకరయ్య తెలంగాణ పోలీస్ గేమ్ లో సత్తా చాటి యోగాలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్, అదేవిధంగా కరాటే పోటీలలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించారు. ఆయన హైదరాబాద్ పి.టి.ఓ.హెడ్ క్వార్టర్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. చిన్నప్పటినుండి కష్టపడి విద్యాబుద్ధులు నేర్చుకొని దాంతోపాటు కొన్ని రోజులు తన కులవృత్తి అయిన గీతావృత్తిలో కూడా పనిచేసి ఉద్యోగం సాధించిన వ్యక్తిగా గ్రామ ప్రజలకు సుపరిచితుడు. హైదరాబాద్ పి టి ఓ హెడ్ క్వార్టర్ నుండి రాష్ట్ర పోలీస్ గేమ్స్ లో పాల్గొని మెడల్స్ పొందారు. ఈయన రాష్ట్రంలో ముఖ్యులకు యోగ గురువుగా యోగ నేర్పిస్తున్నారు. తడక శంకరయ్యకు యోగాలో మెడల్స్ రావడంతో గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారుల సైతం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు దాతృత్వం 10 వేలు విరాళమిచ్చిన రజనీకాంత్ రెడ్డి

వేంపల్లి : తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 77వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు 03/02/2025 న సోమవారం జరిగే వార్షికోత్సవ వేడుకల్లో బహుమతులు ప్రధానం చేయుటకు గాను పాఠశాల పూర్వ విద్యార్థి మరియు వేంపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి (సూరి). 10,000(పదివేల రూపాయలు) విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శివమునెమ్మ గారు మాట్లాడుతూ పాఠశాలకు దాతృత్వాన్ని అందించిన రజనీకాంత్ రెడ్డిని అభినందిస్తూ ఇతనిని స్ఫూర్తిగా తీసుకొని ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం, విద్యా ప్రగతి కోసం, క్రీడాభివృద్ధి కోసం ఇతోదిక సాయం అందించాలని కోరారు. పాఠశాల చైర్మన్ శ్రీ బుజ్జి గారు మాట్లాడుతూ పాఠశాల విద్యాభివృద్ధికి,,క్రీడా ప్రగతికి చేయూతనందించిన దాత రజినీకాంత్ రెడ్డి గారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, బాబు, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పింఛన్ భరోసా పంపిణీ



గార్లదిన్నె : గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో పరిధిలోని ఎన్టీఆర్ పింఛన్ భరోసా వేకుజామనే వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా ఉదయం 7 గంటల లోపే పంపిణీ చేసినందుకు, పింఛన్దారులు తెలియజేశారు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి వీఆర్వో సాకే కులాయప్ప తొందరగానే తమ ఇంటింటికి వచ్చి పింఛన్ కానుక పంపిణీ చేసినందుకు వికలాంగులు వృద్ధులు వితంతువులు వారు చేసిన సేవలు గాను చాలా సంతోషపడుతూ ఇలా ఎప్పుడు పింఛను పంపిణీ చేయలేదని అధికారుల మీద హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట కోసం జిల్లాలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు.

-జిల్లా ఎస్పీ,జగదీష్.

అనంతపురం : జిల్లా ఎస్పీ,ఆదేశాలతో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలలో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు పోలీసులు నిర్వహించారు. సి.ఐ లు/ ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు గ్రామాలకు వెళ్లి పాత కేసుల్లోని నేరస్తులు, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల ఇళ్లు, పరిసరాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.గంజాయి, తదితర మత్తు పదార్థాలు, అక్రమ మద్యం కోసం ఇళ్లతో పాటు దుకాణాలు, పాడు బడిన ఇళ్లు, తోటలు, కల్లం దొడ్లు, తదితర ప్రదేశాలలో విస్తృతంగా సోదాలు...ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్.. పోలీస్ స్టేషన్ లకు తరలించారు.గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ మరియు ప్రజలతో సమావేశమయ్యారు. చెడు నడత కల్గిన వారిని సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా... ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలు తావులేదని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని.. రౌడీ షీట్లు...చెడు ప్రవర్తన కల్గిన వ్యక్తులు పాత పంథా వదలాలని సూచించారు..

రూప వృద్ధాశ్రమం లో సర్వ ప్రజా సేవా ట్రస్ట్ సభ్యుల పుట్టిన రోజు వేడుకలు .

హిందూపురం : హిందూపూరం లోని దండు రోడ్డు లో గల రూప వృద్ధాశ్రమం నందు సర్వ ప్రజా సేవా ట్రస్ట్ సభ్యురాలు రక్షా పుట్టిన రోజూ వేడుకలు వృద్ధుల మధ్యన జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వప్రజా సేవ ట్రస్టు సభ్యులు పాల్గొని వృద్ధాశ్రమం లోని 30 మంది వృద్ధులకి అవసరమైన తల దిండ్లు,బెడ్ షీట్స్, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఫౌండర్ రమేష్ , సర్వప్రజసేవ ట్రస్టు ప్రెసిడెంట్ లోకేష్ , జయవర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, షోయబ్, విలియం, వివేక్, నగేష్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ కరపత్రాలు, విడుదల చేసిన,... రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు.

పుట్టపర్తి : సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణం సాయి ఆరామం నందు పత్రికా విలేకరుల సమావేశంలో చలో విజయవాడ కరపత్రాలు విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఇరు రాష్ట్రాల చైర్మన్ ,పోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ హైలాపూర్ కన్వెన్షన్ హాల్ నందు మాదిగల జాతీయ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 15 సంఘాల అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్రం నుంచి 25 సంఘాల అధ్యక్షులతో జాతీయ సమావేశం కి జిల్లా నలుమూలల మాదిగలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరుతూ కూటమి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ పై చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆశాది గంగిశెట్టి గోవిందప్ప జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రామాంజినప్ప పెనుగొండ నరసింహుడు ఈశ్వరయ్య ఆదిశేష తదితరనాయకులు పాల్గొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిని,మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా ఎస్పీ, జగదీష్.

అనంతపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన,హరీష్ కుమార్ గుప్తాని మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో అనంతపురం జిల్లా ఎస్పీ,జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతన డీజిపి కి శు భాకాంక్షలు తెలియజేశారు.

రైతుల పొలాల్లో అమర్చిన వ్యవసాయ మోటార్లను దొంగలించిన,ముగ్గురు దొంగల అరెస్ట్.

–మూడు వ్యవసాయ మోటార్లు స్వాధీనం.

అనంతపురం : రైతుల పొలాల్లో అమర్చిన వ్యవసాయ మోటార్లను దొంగలించే ముగ్గురు దొంగలను పెద్దవడగూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు వ్యవసాయ మోటార్లు స్వాధీనం చేసుకున్నారు.

-నిందితుల వివరాలు :

1) తలారి సుధీర్, రామరాజుపల్లి గ్రామం, పామిడి మండలం 2) ఓబుళేసు, ఎర్రగుడి గ్రామం, గుత్తి మండలం 3) వన్నూరుస్వామి, గుత్తి పట్టణం. తలారి సుధీర్, ఓబుళేసులు కలిసి రైతులు పొలాల్లో అమర్చుకున్న వ్యవసాయ మోటార్లను దొంగలించి గుజిరీ వ్యాపారి అయిన వన్నూరుస్వామికి అమ్మేవారు. ఇలా... వీరు పెద్దవడుగూరు మరియు పామిడి మండలాల్లోని రైతుల పొలాలలో ఉండే మోటార్లను దొంగతనం చేసి వన్నూరుస్వామి ద్వారా గుజిరికి అమ్మారు. ఎస్సై ఆంజనేయులకు రాబడిన పక్కా సమాచారంతో జిల్లా ఎస్పీ,జగదీష్ ఆదేశాల మేరకు సి.ఐ రామసుబ్బయ్య పర్యవేక్షణలో ఈముగ్గుర్ని అరెస్టు చేశారు.

కోకన్ పేట క్రాస్ నుండి కల్లూరు పల్లి తండా వరకు రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

–తహసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం ఇస్తున్న

–ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కడపజిల్లా అధ్యక్షులు జగన్ రాథోడ్..

కడప : కొకన్ పేట క్రాస్ రోడ్డు నుండి కల్లూరు పల్లి తండా రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని చక్రాయపేట మండల తహసీల్దార్, ఎంపీడీఓ కి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ కడప జిల్లా అధ్యక్షులు రమావత్. జగన్ రాథోడ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోకన్ పేట క్రాస్ నుండి కల్లూరు పల్లి తండా రోడ్డు ఆగిపోయిన నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని తెలిపారు. ఈ రోడ్డు పనులు ఆగిపోయి దాపు ఏడు సంవత్సరాల కాలం అయ్యిందన్నారు,ఈ రహదారి అక్కడక్కడ గుంతలమాయమై, గర్భవతి స్త్రీలకు ముసలి వాళ్లకు ఏదైనా ఆరోగ్యకరమైన సమస్యలు వచ్చినా అట్టివాటికి హాస్పిటల్ తీసుకు వెళ్ళడానికి మాకు సదరు రోడ్డు మార్గము చాలా ప్రమాదకరముగా తయారు అయిందన్నారు. ఈ కల్లూరు పల్లి తండాకు సెంట్రల్ గవర్నమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎంతో మంది అధికారులు మారిన పట్టి పట్టించుకోకుండా పోతున్నారు అనేక మార్లు అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదు అన్నారు నిలిచి పోయిన రోడ్డు పనులు చేపట్టక పోతే పెద్ద ఎత్తున ఉద్యమలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో చక్రాయపేట నాయకులు మూడే. గోపాల్ నాయక్, విష్ణు, మంజునాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం..

కడప : 5వ డివిజన్ అశోక్ నగర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డప్ప గారి మాధవి,టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి సూచన మేరకు బోనం సిలాస్ అశోక్ నగర్ నందు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి డివిజన్ లోని లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి శనివారం పెన్షన్ పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా ఒక నూతన పెన్షన్ 5/1 సచివాలయ పరిధిలో ఉన్న గీతాల శేషమ్మ గారి భర్త గీతాల నరసింహ రెడ్డి గత డిసెంబర్ నెల 31 వ తేదీన మరణించినందున్న వారికి నూతన స్పాస్ పెన్షన్ ప్రొసీడింగ్స్ మరియు నాలుగువేల రూపాయలు లబ్ధిదారుగీతాల శేషమ్మ కి అందించడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి 183 బూతు ఇంచార్జ్ బోనం అబ్రహాము ములయన్ సెల్వకుమార్ మజ్జరీ శివ మందలపల్లి సుబ్బారావు , వంశీ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితం... ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా గమ్యం చేరండి.

–జిల్లా ఎస్పీ,జగదీష్.

అనంతపురం : హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ,జగదీష్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ప్రమాద ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని కోరారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించని వారిపై ఎంవీ యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు.

-గత నెలలో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ రైడ్

వివరాలు:

జిల్లా ఎస్పీ,జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత నెలలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, ట్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 16,119 కేసులు నమోదు చేశారు. రూ. 33,36,985/- లు ఫైన్స్ వేసి,బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 310 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 1425 కేసులు నమోదు చేశారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు వ్యాపార సముదాయ ప్రాంతాలలో సంచరిస్తున్న 2981 మందిని చెక్ చేసిన అధికారులు.

ధర్మ రక్షణ- దేశ రక్షణ కోసం కాశీకి మహా పాదయాత్ర

–పాదయాత్ర మార్గదర్శి ఎంవీ శేషయ్య స్వామి

(పులివెందుల : ధర్మ రక్షణ ,దేశ రక్షణ, మానవాళి సంరక్షణ, సర్వేజనా సుఖినోభవంతు అన్న నినాదంతో కాశీకి మహా పాదయాత్ర ప్రారంభించినట్లు పాదయాత్ర మార్గదర్శకులు మదూరు వెంకట శేషయ్య స్వామి(ఎన్ వి శేషయ్య స్వామి) పేర్కొన్నారు. పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం కాశీ మహా పాదయాత్ర బృంద సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహా పాదయాత్ర పథ నిర్దేశకులు మదూరు వెంకట శేషయ్య స్వామి మాట్లాడుతూ సకల మానవాళి శాంతితో జీవనం సాగించాలని, హిందూ ధర్మాన్ని సంరక్షించాలని ,ధర్మ ప్రచారమే ధ్యేయంగా దేశ రక్షణకు తోడ్పాటు అందించేందుకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఎందరో మహానుభావులు జగద్గురు శంకరాచార్యులు, స్వామి వివేకానంద ఇతర మహనీయులు చేపట్టిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని కాశీ విశ్వేశ్వరుని సన్నిధికి ఈ పాదయాత్రను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర ద్వారా ధర్మరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తనతో పాటు పాదయాత్రలో పాల్గొంటున్న వారు కూడా ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వారేనని వివరించారు. పులివెందుల నుంచి కాశీ మహా పాదయాత్ర ప్రారంభించిన పాదయాత్ర బృందం మొదటి రోజు బలపనూరు, అంకాలమ్మ గూడూరు, కసనూరు సింహాద్రిపురం, లావనూరు, కొండాపురం వరకు తమ పాదయాత్రను కొనసాగించారు.

.పాదయాత్రకు పలువురి సంఘీభావం.

కాశీ మహా పాదయాత్ర బృందానికి పలువురు తమ సంఘీభావం తెలియజేశారు. పులివెందులకు చెందిన శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ నిర్వాహకులు ఆనిమేల రామ్మోహన్ ,దీనబంధు ట్రస్ట్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, డిప్యూటీ సర్వేయర్ ఆఫీసర్ నాగరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ సర్వేశ్వర్ రెడ్డి, తుంగభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జోగి రెడ్డి, లింగాలకు చెందిన డ్రిప్ కంపెనీ యజమాని కేశం రెడ్డి నాగ కృష్ణారెడ్డి, తదితరులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు. కసనూరులో పాదయాత్ర బృంద సభ్యులు శివయ్య గారి సాంబశివారెడ్డి పాదయాత్ర బృందానికి గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాశి మహా పాదయాత్రలో పులివెందులకు చెందిన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కసునూరు చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి, ఎర్రగుంట్ల కు చెందిన వడునూరు రవికుమార్ రెడ్డి, తొండూరు మండలం మదూరుకు చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు ,ఎల్లనూరు మండలం పాత పల్లెకు చెందిన మిద్దె నారాయణరెడ్డి, తొండూరు మండలం తోడేవారిపల్లెకు చెందిన మోపురి శ్రీకాంత్, అంకాలమ్మ గూడూరు కి చెందిన నిత్యానంద రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు. నిత్యానంద రెడ్డి అప్పటికప్పుడు పాదయాత్ర బృందాన్ని చూసి స్వచ్ఛందంగా వారి వెంట చెప్పులు లేకుండా పాదయాత్రలో పాల్గొనటానికి ముందుకు రావడం విశేషం.కాశీ మహా పాదయాత్రకు ఆయా గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. పాదయాత్ర బృంద సభ్యులకు పళ్ళు పలహారాలు ,ఆతిథ్యాన్ని అందజేశారు.

9 తేది విజయవాడ లో జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గోదావరి పెన్నా నదులను అనుసంధానం చేయాలని సంకల్పించడం హాస్యస్పదంగా ఉందని , వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో పెండింగ్ లో ఉన్న హంద్రీనీవా ,గాలేరు నగరి ,తెలుగు గంగ ,వెలుగొండ ప్రాజెక్టులను పూర్తి చెయ్యకుండా నదుల అనుసంధాన ప్రక్రియ చేపట్టాలని భావించడం అవివేకమని, నీటి జలల పైన ఈ నెల 9 వ తేది విజయవాడ లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఈ సమావేశం లొ మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు తెలిపారు.అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సిఆర్వి ప్రసాద్ అధ్యక్షతన శనివారం కడప నగరంలోని ఓం శాంతినగర్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు నారాయణ, సిఆర్వి ప్రసాద్ ,సత్తార్ ,గుర్రప్పలు మాట్లాడుతూ మొదట పెండింగ్ లో ఉన్న 55 సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 33 లక్షల ఆయకట్టుకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు గోదావరి కృష్ణ పెన్నా నదుల అనుసంధానం పేరుతో 80 వేల కోట్లతో ప్రభుత్వం పథకం రూపొందించి కేంద్ర ప్రభుత్వంఆమోదుకో కొరకు నిధుల సహాయం కొరకు పంపుతున్నట్టు ప్రకటించడం జరిగిందని ,ఈ పథకం ద్వారా 385 టీఎంసీలు నీటిని కృష్ణకు మళ్ళించి రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెబుతుందని, ఈ ప్రకటన అత్యంత హాస్యాస్పదంగా అనిపిస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో 30 నుండి 40 సంవత్సరాలుగా ప్రారంభించిన 55 సాగునీటి ప్రాజెక్టులు పోలవరం కాకుండా అసంతృప్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి 33 లక్షల నూతన ఆయకట్టుకు నిరును అందించడంలో గతంలో ఉన్న తెలుగుదేశం వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యాయని తెలిపారు . ముఖ్యంగా రాయలసీమలో హంద్రీనీవా గాలేరు నగరి తెలుగు గంగ వెలుగొండ ప్రాజెక్టులు ఎన్నో సంవత్సరాల నుంచి పూర్తికాక వెనుకబాటు తనానికి గురవుతూ వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 27 లక్షల ఎకరాలకు సాగు నీరు కోటికి పైగా త్రాగునీరు అవకాశం లభిస్తుందని అటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం స్వార్థనాభ ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులు వెంపలాడుతూ సీమను వెనుకబాటితనానికి గురి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు అంజి, రవిశంకర్ రెడ్డి, జయవర్ధన్,సుబ్బరాయుడు ప్రభాకర్ రెడ్డి , సగిలీ రాజేంద్ర ప్రసాద్ , డిఎం ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ ధరలతో రుచికరమైన వంటకాలు శ్రీ లక్ష్మీ హోటల్..

కడప : కడప నగరంలోని ఊట్కూరు రింగ్ రోడ్ లోని శ్రీలక్ష్మి హోటల్ ను గుర్రాల రెడ్డయ్య ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా టిడిపిలో పనిచేస్తూ గుర్రాల రెడ్డయ్య శ్రీ లక్ష్మి హోటలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించారు. హోటల్ అధినేత గుర్రాల రెడ్డయ్య మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విచ్చేయడం చాలా సంతోషంగా శుభాకాంక్షలు తెలిపారు. మా శ్రీలక్ష్మి హోటల్ నందు ఉదయం టిఫిన్, పూరి, ఇడ్లీ, దోశ, ఉతప్పం, పొంగల్, వడ, చికెన్ బిర్యాని, మటన్ బిర్యానీ, మిల్స్, పరోటా, చపాతి అతి తక్కువ ఖర్చుతో అనుభవజ్ఞులైన వంట మాస్టర్లచే రుచికరమైన వంటకాలు అందిస్తున్నామని శ్రీలక్ష్మి హోటల్ నీ నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మీదేవి, లక్ష్మీ గంగాధర్, సాయికుమార్, శివప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులు పాల్గొన్నారు

రూరల్ ఏఈ ని కలిసిన విద్యుత్ శాఖ ఉద్యోగులు

పులివెందుల : స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పులివెందుల రూరల్ ఏఈ గా శనివారం బాధ్యతలు చేపట్టిన కంపరాజు రమేష్ ను విద్యుత్ అధికారులు ఏ డి ఈ గురు మోహన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంట్రాక్టర్ నాయుడు, కులశేఖర్ రెడ్డి లు ఆయన కార్యాలయంలో కలిసి దృశ్యాలువతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు. రైతులకు, ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మోసం చేయడం... చంద్రబాబు నైజం

కూటమి ప్రభుత్వం కుతంత్ర ప్రభుత్వం

మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి

పులివెందుల : రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం అని మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గత రెండు నెలల క్రితం వైఎస్ అభిషేక్ రెడ్డి మృతి చెందడంతో శనివారం ఆయన వైయస్ మదన్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపద్ధపు హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. 2014,2024 ఎన్నికల సమయంలో తప్పుడు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అలాగే విద్యుత్ చార్జీలు పెంచడంతో అటు రైతులు ఇటు ప్రజలు చాలా ఇబ్బందులు పడే ఇబ్బందులు చూడలేక వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఒక కుతంత్రపు ప్రభుత్వమని, విద్యార్థులకు ఫీజు రిమెంబర్ మెంట్స్ ఒకాయిలు విడుదల చేయలేదన్నారు వైకాపా పార్టీ ఈనెల ఐదున ప్రభుత్వం పై పోరాట దీక్ష చేపట్టనుందన్నారు. చంద్రబాబు మోసాలను రాష్ట్ర ప్రజలు ఎండగడతారని,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రమంతా వైకాపా అత్యధిక సీట్లు సాధించి మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వై వి సుబ్బారెడ్డి ని కలిసిన ఆర్ సి డి ఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

పులివెందుల : పులివెందులలో పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బారెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి కలిసి ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న రెడ్ల పై దాడులు మరియు రెడ్లకు జరుగుతున్న అన్యాయాలను ఆర్థికంగా ఇబ్బందులను మరియు విద్యా ఉద్యోగ అవకాశాల గురించి రెడ్లకు సహాయము జరిగేటట్లు చూడాలని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్లమెంటు సభ్యుడు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం మాజి చైర్మన్ అయినా శ్రీ వై వి సుబ్బారెడ్డి ని శనివారం పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతి పత్రం సమర్పించి రెడ్డి సమస్యల గురించి వివరిస్తూ రెడ్ల పై పెడుతున్న తప్పుడు కేసుల గురించి రెడ్లు వైయస్సార్సీపి పార్టీకి చేస్తున్న సేవలు గురించి మరియు పేదల రెడ్ల స్థితిగతుల గురించి క్షుణ్ణంగా వై వి సుబ్బారెడ్డి కి తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని వై వి సుబ్బారెడ్డి కి తెలపడం జరిగింది వై వి సుబ్బారెడ్డి మన రెడ్లకు సపోర్ట్ గా ఉంటానని చెప్పడం జరిగింది అలాగే మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరగడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చాడు.

కాశీ మహాపాదయాత్రను ప్రారంభించచిన తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

పులివెందుల : పులివెందుల నుండి కాశీ వరకు మహాపాదయాత్రను తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించారు. పులివెందుల టీడీపీ నేత శేఖర్ రెడ్డి తండ్రి కొమ్మ శివయ్యగారి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో అతని భక్త బృందం కసనురు గ్రామం నుంచి కాశీ వరకు పాదయాత్రను మొదలుపెట్టారు ఈ మహా పాదయాత్రను మారెడ్డి జోగిరెడ్డి ,శేఖర్ రెడ్డి , వర్ధన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర భక్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

కనుల పండుగగా గుండు నాగప్ప స్వామి సంప్రోక్షణ

–నేడు నాగ ప్రతిష్ట

కూడేరు : కూడేరు మండలం కొర్రకోడు–చోళసముద్రం గ్రామాల మధ్య ఉన్న పురాతనమైన గుండు నాగప్ప స్వామి సంప్రోక్షణ కార్యక్రమం శనివారం కనుల పండుగగా సాగింది .వేద పండితులు తొలత గణపతి పూజ నిర్వహించి తర్వాత

మృత్యుంజయ హోమం ,కలశ స్థాపన వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఆదివారం నాగ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు ,గ్రామ పెద్దలు తెలిపారు .వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆటోను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

– ఒకరు మృతి, 6 మందికి గాయాలు

వేంపల్లె : వీరపునాయుని పల్లి మండలం నేల తిమ్మయ్య గారి పల్లె గ్రామ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆటోను ఢీకొట్టింది. ముకుంద ట్రావెల్స్ కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి వేంపల్లి కు వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేంపల్లి పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కూలీలు ఆటోలో ఎర్రగుంట్లకు వెళుతుండగా నేలతిమ్మయ్య గారి పల్లె గ్రామ సమీపంలో హైదరాబాదు నుంచి వస్తున్న ముకుంద ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఆంజనేయులు, శ్రీనివాసులు, అంజనమ్మ, లక్ష్మయ్య, వీరయ్య, రమణమ్మ, చిన్న రాయుడు లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనం ద్వారా వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరయ్య (57)మృతి చెందాడు. ఆంజనేయులు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు కడప రిమ్స్ కు తరలించారు. సంఘటన స్థలాన్ని వీరపు నాయిని పల్లె పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఘనంగా గజ ప్రతిష్ట మహోత్సవాలు

వల్లూరు : మండల పరిధిలోని గొల్ల బాబాయ్ గ్రామంలో నిర్వహిస్తున్న సీతారామ లక్ష్మణ సమేత కోదండరామ స్వాములయం నందు గజ ప్రతిష్ట మహోత్సవాలు రెండో రోజున శనివారం తెల్లవారుజామున 4 గంటల 40 నిమిషాలకు ధ్వజ ప్రతిభ నిర్వహించారు ముందుగా యంత్ర పూజ కలన్యాసాన్ని తదితర పూజలు నిర్వహించారు అనంతరం ప్రతిష్టను జైశ్రీరామ్ భక్తుల నినాదాలతో చేపట్టారు తదనంతరం మహా కుంభాభిషేకానికి చేపట్టారు 11 గంటలకు సీతారామ కళ్యాణాన్ని విభవంగా నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని కార్యనిర్వహకులు భక్తులకు అందజేశారు

కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపయోగం

బిజెపి మాజీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ రెడ్డి.

ధర్మవరం : నేటి కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపయోగమని బిజెపి మాజీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 8వ సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినదులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగస్తులకు 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల 3 లక్షల పరిమితి నుండి 5 లక్షల వరకు పెంచడం వెనుకబడిన వర్షపాతం తక్కువగల దేశ వ్యాప్తంగా 100 జిల్లాలలో పీఎం ధన ధన్య కృషి యోజన ఏర్పాటు 17 కోట్ల రైతులకు లబ్ది యూ డి ఏ ఎన్ పథకం ద్వారా 120 కొత్త విమానాశ్రయాలు పరిధిలోకి రాబోవు రోజుల్లో 4 కోట్ల నూతన ప్రయాణికులకు ఈ సౌకర్యం, త్వరలో అందుబాటులోకి రానన్నది తెలిపారు.గ్రామాలకు జల్ జీవన్ మిషన్ ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం 2028 వరకు పొడిగింపు, అర్బన్ ఛాలెంజ్ బోర్డు ద్వారా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయడం మెడికల్ సెట్లు రాబోవు సంవత్సరానికి 10 వేలు పెంపు రాబోవు 5 సంవత్సరాలు 75 వేల సీట్లు పెంపుదల, ప్రతి జిల్లాకు కాన్సర్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఐఐటి, ఐఐఎం విద్యార్థులకు 10 వేలాకోట్ల ఉపకార వేతనాలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయం ఎం ఎస్ ఎం ఈ లా రుణపరిమితి 5 కోట్ల నుండి 10 కోట్ల వరకు పెంపు , ఇలా దేశంలో ప్రతి ఒక్కరికి ఆనంద పరిచే విధంగా చేసిన దానికి నిర్మలా సీతారామన్కు ప్రజల తరఫున ధన్యవాదములు తెలిపారు.

నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు ఎంపీడీవో సాయి మనోహర్.

ధర్మవరం : నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కాపు, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా ఫిబ్రవరి 7వ తేదీ వరకు మండలంలోని అన్ని సచి వాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఏపీ ఓబి ఎంఎంఎస్ అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య ఉన్నవారు అర్హులని తెలిపారు. అంతేకాకుండా బి ఎల్ ఓ కుటుంబాలకు చెందిన వారై ఉండాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రము జన్మదిన తేదీ సర్టిఫికెట్ ,రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్కు మొదలగు డాక్యుమెంట్తో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వాట్సఅప్ గవర్నమెంట్ సేవలు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉందని,వాట్సాప్ సేవల కోసం 9552300009 కు సంప్రదించవచ్చునని తెలిపారు. దేశంలోనే తొలిసారి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో 161 సేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పథకాలని ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకొందని తెలిపారు. వేగంగా పౌర సేవలు అందించడం, పారదర్శకత, జవాబుదారీతనములో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ సేవలు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు.

త్రిబుల్ ఐటీలకు నిధుల కొరతలి

– అన్ని త్రిబుల్ ఐటీలకు రూ300 కోట్లు అవసరమనీ ప్రతిపాదనలు

– 660 రెగ్యులర్ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రణాళిక

వేంపల్లె : రాష్ట్రంలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలోని నాలుగు త్రిబుల్ ఐటీలకు నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఆర్జీయూకేటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ త్రిబుల్ ఐటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నాలుగు త్రిబుల్ ఐటీలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం లోని త్రిబుల్ ఐటీలకు నూతన భవనాలు, ఇన్ఫ్రా స్ట్రక్చర్, కంప్యూటర్లు, మౌలిక వసతులు, మెస్సులు తదితర వాటికి రూ300 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గతంలో రూ100 కోట్లు అడగగా.. రూ 50 కోట్లు జీతాలకే సరిపోయిందని అన్నారు. ప్రస్తుతానికి ఒంగోలు త్రిబుల్ ఐటీ కి సంబంధించి నూతన భవనాలు రూ200 కోట్లు, శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కి సంబంధించి రూ 50 కోట్లు, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఒంగోలు త్రిబుల్ ఐటీలకు సంబంధించి రూ50 కోట్లు అవసరం ఉందన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పియుసి, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి 660 రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయితే కొందరు కోర్టుకు పోవడంతో పోస్టుల భర్తీ ఆగిపోయిందని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కోర్టు కేసులను క్లియర్ చేసిన తర్వాతనే రీ– నోటిఫికేషన్ ను ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించనుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిధులు అంతంత మాత్రమే ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతుల పనిచేస్తున్న అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ను అందించాలని విలేకరులు అడగగా ఈ విషయంపై తమ చేతుల్లో లేదని ప్రభుత్వ మే నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. త్రిబుల్ ఐటీలలో కొత్తగా ఏఐఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ మిషన్ లర్నింగ్) కోర్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అయితే ఈ కోర్సు కు సంబంధించి గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. అనంతరం త్రిబుల్ ఐటీలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా సైకాలజిస్ట్ లను పిలిపించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్ర, డైరెక్టర్లు ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా, ప్రొఫెసర్ బాలాజీ, ప్రొఫెసర్ భాస్కర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి మోసం

పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్

పెట్టుబడిదారులకు అందలం

అనంతపురం : పెట్టుబడిదారులకు అందలం ఎక్కించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దాదా గాంధీ ఆరోపించారు. పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025– 26 బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ గా రైతు వ్యతిరేక బడ్జెట్ గా ఉంది మద్దతు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేదు పంటల బీమాకు నిధులు కేటాయింపు లేకపోవడం రైతులకు నిరాశ పరిచినది అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన ఎరువుల సబ్సిడీకి నిధులు కేటాయింపు లేకపోవడం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమాకు నిధులు కేటాయింపు కోత పెట్టడం వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విధంగా నిధులు కేటాయింపు లేకపోవడం ప్రధానంగా అనంతపురం జిల్లాకు హార్టికల్చర్ హబ్ కు నిధులు కేటాయింపులు లేవు డ్రిప్ స్ప్రింకర్లు వ్యవసాయ ఉపకరణాలపై పై జిఎస్టి తగ్గించలేదు పంట రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డు లు ద్వార ఇచ్చే పంట రుణాలు 3లక్షల నుండి 5లక్షలకు పెంచుతున్నాం అని చెప్పిన రైతులకు ప్రయోజనం

మోడీ మాటల గారడీ

ఉండదు ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే మాటలు తృణధాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం గోడౌన్స్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని చెబుతునే ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధికి నిధులు కోతపెట్టడం అంటే రైతులకు ఏమాత్రం ఆదుకునే పరిస్థితిలో ఈ బడ్జెట్ లేదు కావున ఏదైతే 500 రైతు సంఘాలు కోరుతున్న విధంగా 2ం 50 ఆధారంగా మద్దతు ధరల చట్టం రుణమాఫీ చట్టం చేయాలి పంటల పెట్టుబడి ఖర్చులు తగ్గించుట ఎలాంటి చర్యలు తీసుకోలేదు పిఎం కిసాన్ పంటల బీమాను సవరణ చేసి ఉచిత పంటలు భీమాఅమలు చేసి రైతులను ఆదుకోవడానికి శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సవరణ చేసి ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి కింద ఇస్తున్న 6000 రూపాయలను కనీసం ఎకరాకు పదివేల రూపాయలు 10 ఎకరాల వరకు ఇచ్చే విధంగా బడ్జెట్ సవరించి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జ్ ట్ లో నిధులు కేటాయింపు లేకపోడవం పై రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలీ డిమాండ్ చేస్తూ శాలి దాదా గాంధీ ఛైర్మన్ ఏపీసీసీ

ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం

పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి 24 గంటల విద్యుత్ సరఫరా

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విడపనకల్లు మండలం పాల్తూరులో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

అనంతపురం, : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమకూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ

మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, తో కలిసి రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామ ప్రజలు మంత్రి మరియు జిల్లా కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటో తారీఖున 4,000 రూపాయలను ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏదో ఒక గ్రామంలో పర్యటన చేస్తూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తారీఖున ఏదో ఒక గ్రామంలో పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతున్నదన్నారు. అంటే ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతున్నదని తెలిపారు. ఆర్థికంగా ఎంత భారంగా ఉన్నా, కష్టమైనటువంటి పరిస్థితుల్లో ఉన్న, ఉన్న శక్తినంత వినియోగించి ఈరోజు సంక్షేమ కార్యక్రమాలను శ్రీకారం చుట్టడం జరుగుతున్నదని, ఇంకా రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రైతులను ఆదుకునే కార్యక్రమం ఇలాంటివి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి సమ తూకంలో తీసుకెళ్లడం కేవలం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పింఛన్ మూడు నెలలు పాటు ఎవరికైనా రాకున్నా, వారికి ఒకేసారి మూడు నెలల పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి సంబంధించి 9 గంటల వ్యవసాయ విద్యుత్తు 25 కే. వి ట్రాన్స్ఫారంను 24 గంటలు పాటు నిరంతరం విద్యుత్ అందించే విధంగా మార్పు చేసి ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించడం జరిగింది. పాల్తూరు గ్రామంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను ఒకటవ తేదీనే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీపై ఉదయం నుంచే మానిటర్ చేస్తున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు.

1. చాలా సంతోషంగా ఉంది.

: సన్నన్న గారి శాంతమ్మ ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు, ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మాది నిరుపేద కుటుంబం. నాకు వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు అందించారు. గత ప్రభుత్వం నాకు 3 వేల రూపాయల పెన్షన్ అందించేది కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ రెండింతలు చేసి అందిస్తున్నారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నేను, నా భర్త, నా పిల్లలు పింఛన్ డబ్బులు పైన ఆధారపడి జీవిస్తున్నాము. పేదవారిని ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2. రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.

చాగునూరు మరెక్క, ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు, ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం. నాకు వృద్ధాప్య పెన్షన్ 4,000 రూపాయలను రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా కలెక్టర్ ఇంటి వద్దకే వచ్చి అందించారు. తాను ఇది కలలో కూడా ఊహించలేదు. గతంలో 3,000 రూపాయల పెన్షన్ వస్తుండగా, ఒకేసారి వెయ్యి రూపాయలను పెంచి 4,000 రూపాయల పెన్షన్ అందించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ తమలాంటి వృద్ధులకు ఎంతగానో అండగా నిలుస్తోంది. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి. శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఓ షకీలా బేగం, తహసీల్దార్ టి. కె. చంద్రశేఖర్, ట్రాన్స్కో ఎ.ఇ సత్యం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు,పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ప్రతి సోమవారము ఉంటుంది.

ఆర్డీవో మహేష్.

ధర్మవరం : పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో" ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" ప్రతి సోమవారము నిర్వహిస్తామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ అధికారులు కూడా పాల్గొంటారని, కావున డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

మచ్చా దత్తారెడ్డి మెరుపు సెంచరీ

బెంగళూరు ఎక్సపోజర్ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన

8 సిక్సర్లు, 8 బౌండరీలతో 49 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి ఆకట్టుకున్న మచ్చా దత్తారెడ్డి

అనంతపురం : మచ్చా దత్తారెడ్డి (105) మెరుపు సెంచరీ సాధించాడు తన అద్భుతమైన బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టించాడు కేవలం 49 బంతుల్లో 8 సిక్సర్లు, 8 బౌండరీలతో 100 పరుగులు పూర్తి చేశాడు. సంప్రసిద్ధి స్పోర్ట్స్ ఎస్టేడియో ఆధ్వర్యంలో బెంగళూరు ఎక్సపోజర్ మ్యాచ్ లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్ లో వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ 58 పరుగులతో బెంగళూరు మావేరిక్స్ పై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ నిర్ణిత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 200 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది మచ్చా దత్తారెడ్డి 53 బంతుల్లో 8 సిక్సర్లు, 8 బౌండరీలతో 105 పరుగులతో విజృంభించాడు అవినాష్ (29) అభిషేక్ (21) బెంగళూరు మావేరిక్స్ బౌలర్లు సుధీర్ 2 ప్రదీప్, తౌసిఫ్ చేరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. బెంగళూరు మావేరిక్స్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది షోయబ్ (44) ప్రదీప్ (38) సౌద్ పాషా (23) పరుగులు చేశారు వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ బౌలర్లు ప్రభావ్ 3, హితేష్ 3, పరిశ్కిత్, మన్నావ్ ఒక్కో వికెట్ తీసుకున్నారు బ్యాటింగ్ లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన మచ్చా దత్తారెడ్డి (105) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.

ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్

అనంతపురం, : అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 39 వార్డు సచివాలయం పరిధిలోని అశోక్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంజుల అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు మరియు దినేష్ అనే లబ్ధిదారుడికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలు, ఇతర పెన్షన్లు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ విజయ్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కంబదూరు మండలం, చెన్నంపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓబులప్ప ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఈ కార్యక్రమంలో కంబదూరు మండలం ఎంపీపీ లక్ష్మీదేవమ్మ తనయుడు భీమేష్, చెన్నంపల్లి ఎంపీటీసీ నరేంద్ర, జిల్లా కార్యనిర్వ కార్యదర్శి తలారి సత్యప్ప, కంబదూరు సర్పంచ్ తనయుడు గంగాధర్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అందేపల్లి రామాంజనేయులు, మల్లారెడ్డి సన్నప్పయ్య ,దాలి నాగన్న , అనిల్, లింగమయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం

-ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు,పవన్ సాధించిందేమిటి?

- పోలవరం ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతింటున్నా కూటమి నాయకులకు పట్టదా?

- వ్యవసారంగానికి ఊతమిచ్చే ప్రకటన ఏది?

-బిహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒడ్డిడి తీసుకురండి

- మాజీ ఎంపీ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, : కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసినా కూటమి నాయకులు మాట్లాడ కపోవడం దారుణమన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడానికి ఏపీ, బీహార్ ఎంపీలే కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో బీహార్‌కు ఒకలా.. ఆంధ్రప్రదేశ్‌కు ఒకలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ఏపీకి కొత్త ప్రాజెక్టులు సాధించుకోవడంలో సీఎం చంద్రబాబు వైఫల్యం చెందారని అన్నారు. బీహార్‌లో నితీష్‌కుమార్ సారథ్యంలోని జేడీయూ, బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాదిలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో వరాలు కురిపించారని పేర్కొన్నారు. ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సాధించింది ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఏపీ ప్రయోజనాలు కాపాడాలని సూచించారు.

పి సి పి ఎన్ డి టి చట్టంపై డాక్టర్స్ అవగాహన కలిగి ఉండాలి.

డాక్టర్ ఈ బీ దేవి

అనంతపురం : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సమావేశ భవనం నందు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్య అధికారులకు మరియు వివిధ స్కానింగ్ సెంటర్స్ డాక్టర్స్ కు గర్భస్థ పిండ లింగా నిర్ధారణ నిషేధిత చట్టంపై ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న డాక్టర్స్ మరియు సిబ్బంది అలాగే ప్రవేట్ ఆసుపత్రిలో డాక్టర్స్ వారి సిబ్బంది తప్పనిసరిగా పిసిపి ఎన్టిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అలాగే స్కాన్ సెంటర్స్ లో ఎట్టి పరిస్థితుల్లో సెక్స్ ఎంపిక చెప్పకూడదని అలాగే ప్రోత్సహించకూడదని తెలిపారు ఈ రోజులలో ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుంటున్నారని కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అన్న నినాదంతో ప్రజలను మేలుకొలుపుతున్నదని ఆడ మగ ఇద్దరూ సమానమేనని అందరం భావించాలని తెలియజేశారు ఈ శిక్షణ నందు కర్నూల్ ట్రైనింగ్ సెంటర్ నుండి వచ్చిన ఈ నాగరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై పూర్తి అవగాహన కల్పించారు .అలాగే ఉమెన్ అండ్ చైల్డ్ సిడిపిఓ శ్రీదేవి ,కృష్ణమాచారి పాల్గొని ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను వివరించారు .ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పట్టణ డి యస్ పి శ్రీనివాసులు , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్ ,డాక్టర్ అనుపమ జీన్స్ ,డాక్టర్ నారాయణస్వామి ,డాక్టర్ రవిశంకర్ ,డెమో త్యాగరాజు ,డిప్యూటి హెచ్ ఈ ఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

మొదటి నెలలోనే నాలుగు కీలక హామీలు నెరవేర్చాం

పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

పింఛన్ దారులనడిగితే ప్రభుత్వంపై స్పందన తెలుస్తుంది

ప్రతిపక్షాలు అవసర రాద్దాంతం మానేస్తే మంచిది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం : ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం ఇది అని. ప్రతిపక్షాలు అనవసర రాద్దాంతం మానేస్తే మంచిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. నవోదయ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, రాణి నగర్, రహమత్ నగర్ కాలనీల్లో ఉదయం 7 గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేస్తూ లబ్ధిదారుల స్పందన తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే అధికారులు పింఛన్ ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పింఛన్లు అందుకునే వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే కీలకమైన హామీలు నెరవేర్చమన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటింగ్ యాక్ట్ రద్దు వంటి హామీలు నెరవేర్చామన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తామన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసునన్నారు. వచ్చిన ఎన్నో 8నెలల్లోనే జగన్ రెడ్డి పెట్టిన అప్పులను భరిస్తూ ఓ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పై విమర్శలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పనితీరు ఏంటన్నది ఒక్క పింఛన్ దారులనడిగితే తెలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ లో మరో మూడు కీలక హామీలను నెరవేరుస్తామని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టతనిచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రెడ్డి, సచివాల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 5క్వింటాళ్ల వరకు కంది కొనుగోళ్లు చేయండి

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి

ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

రాచానపల్లిలో కంది కొనుగోలు

కేంద్రాన్ని ప్రారంభించిన సునీత

2.5క్వింటాళ్ళు మాత్రమే కొంటున్నారని

ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన రైతులు

వ్యవసాయశాఖ మంత్రితో ఫోన్ లో

మాట్లాడిన ఎమ్మెల్యే సునీత

రైతులు దళారీల చేతుల్లో

మోసపోవద్దని ఎమ్మెల్యే సూచన

రాప్తాడు : కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు పండించిన కంది పంటను మొత్తం కొనుగోళ్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని రాచనపల్లిలో కంది కొనుగోళ్లను ఆమె ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కంది పంట విక్రయించడానికి వచ్చిన రైతులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఈసారి అకాల వర్షాలు, చలి ప్రభావం వెంటాడినా కంది పంటను పండించామని రైతులన్నారు. అయితే ఎకరాకు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని.. కానీ ప్రభుత్వం కేవలం రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు చేస్తోందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసి కంది కొనుగోళ్లకుసంబంధించిన అంశాల గురించి మాట్లాడారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఈసారి వేరుశెనగ పంట కూడా దెబ్బతిందన్నారు. తీవ్ర ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ కంది పంటను పండించారన్నారు. ప్రభుత్వం కంది కొనుగోళ్ల పై హర్షం వ్యక్తం చేసినప్పటికీ. పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయకపోతే.. తాము ఎక్కడికి వెళ్లి అమ్ముకోవాలన్న ఆవేదన వారిలో ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ మంత్రి హామీ ఇచ్చారని.. త్వరలోనే సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. అధికారులు కూడాదీనిపై ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతులెవరూ దళారీల చేతిలో పడి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు..

గత ప్రభుత్వంలో సమగ్ర శిక్ష విభాగాన్ని అవినీతి మాయం చేశారు

నాడు-నేడు పనుల పేరుతో నిధుల

దుర్వినియోగం జరిగింది

పెండింగ్ పనులు పూర్తి కావాలి..

పాఠశాలల్లో మౌళిక వసతులు ఉండాలి

సమగ్ర శిక్ష అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

క్యాంప్ కార్యాలయంలో

అధికారులతో సమీక్షా సమావేశం

వంద రోజుల యాక్షన్ ప్లాన్ తో పనులు పూర్తి

చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశం

రాప్తాడు : ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన సమగ్ర శిక్ష విభాగాన్ని పూర్తిగా అధ్వాన్నంగా మార్చారని గత ప్రభుత్వంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె సమగ్ర శిక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష విభాగంలో ఉన్న పాఠశాలల్లో జరుగుతున్న పనులు, మౌళిక వసతులు, సిబ్బంది కొరత వంటి అంశాల గురించి సమీక్ష జరిపారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు సంబంధించి సివిల్ వర్క్స్, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల నిర్మాణాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల గురించి తెలుసుకున్నారు. కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్స్ కు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విభాగంలో ఉన్న ఖాలీల వివరాలను తెలుసుకున్నారు. నాడు-నేడు కింద గతంలో ఎన్ని పనులు చేపట్టారు, అందులో ఎన్ని పూర్తయ్యాయి, పెండింగ్ లో ఉన్న పనులేంటి అన్న వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆత్మకూరు, కురుగుంట, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని మొత్తం 5కేజీబివి జూనియర్ కళాశాలల్లో డార్మిటరీలతో పాటు అదనపు భవనాల నిర్మాణానికి 12.50కోట్లు మంజూరయ్యాయని.. టెండర్లు పిలవడానికి సిద్ధంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ భవనం నిర్మాణం కోసం 29.10లక్షలు మంజూరు, రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ భవనం నిర్మాణం కోసం 29.10లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. బీసీ వెల్ఫేర్ నుంచి పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల, చెన్నేకొత్తపల్లి బీసీ బాలుర హాస్టల్లో త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సమస్య ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. రాప్తాడు మోడల్ స్కూల్ మరమ్మతులు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వెల్ఫేర్ నుంచి చెన్నేకొత్తపల్లి బాలురు, బాలికల హాస్టల్స్ కు కొత్త భవనాల నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ నియామకాలు ఖాలీల వివరాలను సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలకు ఆట స్థలాలకు అవసరమైన స్థల సేకరణ చేయాలన్నారు. పెండింగ్ పనులకు అవసరమైన బడ్జెట్ వివరాలు ఇవ్వాలని.. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు తీసుకొస్తామని చెప్పారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల మరమ్మతులకు 44లక్షలు, నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల మరమ్మతులకు 25లక్షలతో పనులు చేపట్టాలన్నారు. మొత్తం అన్ని పనులు పూర్తి చేసేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. గత ప్రభుత్వంలో లాగా తప్పులు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేయాలన్నారు. ప్రభుత్వం విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తోందని.. మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

జూట్ బ్యాగుల తయారీ శిక్షణను

ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

తొలిసారి రూడ్ సెట్ ఆధ్వర్యంలో

రుద్రంపేటలో శిక్షణ కార్యక్రమం

మహిళలు తయారు చేసిన బ్యాగులకు

మార్కెట్ సౌకర్యం కల్పిస్తామన్న దగ్గుపాటి

అనంతపురం : మహిళల స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని రుద్రంపేట పంచాయతీలోని గ్రామ సంఘం కార్యాలయం నందు రూడ్ సెట్ ఆధ్వర్యంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రూడ్ సెట్ సంస్థ ఇప్పటికే ఎంతోమందికి శిక్షణ ఇచ్చిందని వారు చాలా చోట్ల స్వయం ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ ఈ విధంగా సేవలు అందించడం హర్షనీయమన్నారు. ప్రస్తుతం జూట్ బ్యాగుల తయారీలో మహిళలు పూర్తిస్థాయిలో శిక్షణ పొందితే వారికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. అనంతపురంకి వస్త్రాలకు సంబంధించిన కార్పొరేట్ కంపెనీలు వస్తున్నాయని.. వీటిలో జూట్ బ్యాగులు విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం నగరంలో ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధిస్తున్నామని ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జూట్ బ్యాగులు వస్తే వాటికి మార్కెటింగ్ సౌకర్యం కూడా తాము కల్పిస్తామన్నారు. మరోవైపు మహిళలకు అవసరమైతే రుణాలు కూడా ఇప్పిస్తామన్నారు. గతంలో మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో మహిళా సంఘాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క మహిళ రెండు లక్షల రూపాయలకు తగ్గకుండా రుణాలు తీసుకొని స్వయం ఉపాధి సాధిస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, ఈవోఆర్డి వెంకట నాయుడు, పంచాయితి సెక్రటరీ హిదాయతుల్ల, ఏరియా కో ఆర్డినేటర్ సుభద్ర, ఏపీయం రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోనంకి భక్తవత్సలం నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, సింగమనేని రామాంజనేయులు, ఎస్ ఎం భాష, బోయపాటి బాలప్ప, కొత్తకోట ఖాసిం, వెంకట, నాగభూషణం, ఉప్పర ఆది, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు స్వాంతన కలిగించే బడ్జెట్ ఇది

కేంద్ర బడ్జెట్ పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన

ఏపీకి భారీగా నిధులు ఇవ్వడం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

పన్ను మినహాయింపులు చిరుద్యోగులకు మేలు చేస్తాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు స్వాంతన కలిగించేలా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ లో ఏపీకి గతం కన్నా ఎక్కువ నిధులు వచ్చాయని అయితే ఇంకా ఎక్కువ కేటాయించాల్సి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిందని అయితే బడ్జెట్ తో సంబంధం లేకుండా ఇంకా నిధులు ఇస్తే త్వరితగతిన పోలవరం పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని చెప్పడం హర్షణీయమన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పేదలు మహిళలు యువత సంక్షేమం ఉపయోగపడే విధంగా ఈ బడ్జెట్లో కొన్ని అంశాలు ఉన్నాయన్నారు. మరోవైపు కొన్ని ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని... దేశంలోని అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ తయారు చేసినట్టుగా ఉందన్నారు. ఏపీకి నిధులు ఎక్కువగా రావడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. ఆయన పలుసార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర పరిస్థితుల గురించి వివరించి నిధులు రాబట్టడంలో సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.

ఛైర్మన్ అనిమిని రవి నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని

అనంతపురం **(కదిలించే వార్త) ఫిబ్రవరి 01 :** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు ని అనంతపురం నగరంలోని అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి.

అరచేతిలోనే 161 సేవలు అందుబాటులోకి తెచ్చాం

ఇక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

వాట్సప్ గవర్నెన్స్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం

విప్లవాత్మకమైన మార్పులతో తెలుగుదేశం ప్రభుత్వం ముందుకెళ్తోందన్న ఎమ్మెల్యే'

అనంతపురం : గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సేవలు కావాలన్నా.నెలలు తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉండేదని.. కానీ ఇప్పుడు అరచేతిలోనే 161 సేవలు అందుబాటులోకి తెచ్చామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని రాణినగర్, పాతూరు బ్రహ్మంగారి గుడి వద్ద ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వాట్సప్ గవర్నెన్స్ తెచ్చినందుకు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అన్నది దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. చిన్న సర్టిఫికెట్ కావాలన్నా గతంలో కార్యాలయం చుట్టూ తిరిగేవారని ఇక ఆ అవసరం ఉండదన్నారు. కేవలం సెల్ ఫోన్ ఉంటే చాలని 161 సేవలు పొందవచ్చని దగ్గుపాటి వివరించారు. త్వరలో మరిన్ని సేవల్ని అందుబాటులోకి తెస్తామని. కేవలం ఒక వాట్సప్ ఫిర్యాదుతో సమస్యలు పరిష్కరించ బడుతాయన్నారు. దీనిపై రాష్ట్ర స్థాయి నుంచే మానటరింగ్ ఉంటుందని నిర్లక్ష్యానికి తావులేదన్నారు. పైగా ఈ విధానం ద్వారా వచ్చే సర్టిఫికెట్లలో మోసాలకు తావు లేకుండా క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన వ్యవస్థను సరి చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

మార్పు కోసం... మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

సంపాదకీయం

సంస్కరణా? సంఘర్షణా?

పౌరులు అందరికీ దేశవ్యాప్తంగా అన్వయించే ఉమ్మడి పౌర స్మృతి అమలుపరిచే ప్రయత్నం చేయవలెను.

భారత రాజ్యాంగం

భావజాల ప్రేరణతో వ్యవహరించే భారతీయ జనతా పార్టీ మన సంవిధానం నిర్దేశించిన పై మాటల (అధికరణ 44) పట్ల చిత్తశుద్ధి చూపుతుందా? ఉమ్మడి పౌరస్మృతి అనే మాటలకు మాత్రం బాగా ప్రాధాన్యమిస్తుంది. ఇది అర్థం చేసుకోదగిన విషయమే. అయితే ఆ అధికరణలోని 'పౌరులు', 'దేశ వ్యాప్తంగా' అనే మాటలను మనం ఉపేక్షించకూడదు. మన సువిశాల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా సరే నివసించే లేదా స్థిరపడే హక్కు ప్రతి పౌరునికీ ఉన్నదని, సకల ప్రదేశాలలోను సమస్త పౌరులకూ ఉమ్మడి పౌరస్మృతినే వర్తింపచేయాలన్నది మన రాజ్యాంగ సంకల్పం. అధికరణ 44 ఉద్దేశం అదే. ఎక్కడైనా సరే నివసించి లేదా స్థిరపడి ఒక పౌరస్మృతి లబ్ధిని పొందే హక్కు సమస్త పౌరులకు లభించేందుకు భారత రాజ్య వ్యవస్థ బాధ్యత. పార్లమెంటు చాల వరకు ఈ బాధ్యతను నిర్వహించింది. భారత పౌరులు అందరూ ఒకే కాంట్రాక్టుల చట్టం (లా ఆఫ్ కాంట్రాక్ట్స్ %-% చట్ట ప్రకారం ఒక ఒప్పందం ఆమోదయోగ్యం కావాలంటే ఆ ఒప్పందం పాటించవలసిన నియమ నిబంధనలను కాంట్రాక్టుల చట్టం నిర్దేశించింది. ఈ నియమ నిబంధనలను పాటించని ఒప్పందాలు చెల్లుబాటు కావు), ఒకే కాల దోష పరిమితి శాసనం (లా ఆఫ్ లిమిటేషన్), ఏ సివిల్ న్యాయస్థానంలోనైనా ఒకే విధమైన విచారణ ప్రక్రియ, పౌరుని సాంఘిక (నేర వ్యవహారాలతో సంబంధం లేని) విషయాలన్నిటికీ ఒకే విధమైన పౌర స్మృతిని అమలుపరచడం ప్రభుత్వ కర్తవ్యం. వివాహం, విడాకులు, వారసత్వం మొదలైన సాంఘిక వ్యవహారాలకు సంబంధించి చట్టాలు తీసుకొచ్చే బాధ్యత, అధికారాలు పార్లమెంటుకు ఉన్నాయి. అయితే ఉత్తరాఖండ్ రాష్ట్రం వివాహం, విడాకులు, వారసత్వం, వారసత్వ సంక్రమణ వ్యవహారాలపై చట్టాన్ని తీసుకువచ్చే ఈ బృహత్తర బాధ్యతను స్వయంగా నిర్వహించడం ఒక దుస్సాహసమే. ఉత్తరాఖండ్ ఈ చట్టాన్ని భారతదేశ పౌరులు అందరికీ వర్తింపచేయగలుగుతుందా? ఇందుకు ఆ రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయా? ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పుట్టిన పౌరుల విషయాన్ని తీసుకున్నా వారు ఉత్తరాఖండ్‌లో నివసించుతున్నంతవరకు మాత్రమే ఆ చట్టాన్ని వర్తింపచేయడం సాధ్యమవుతుంది. ఆ చట్టాన్ని ఇష్టపడని ఏ వ్యక్తి అయినా సరే ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోయి వేరే ప్రాంతంలో స్థిరపపడం ద్వారా ఆ చట్టం నుంచి స్వేచ్ఛ పొందుతాడు. ఉత్తరాఖండ్‌లో నివసించేఒక పురుషుడు, ఒక మహిళ ఆ రాష్ట్రం వెలుపల సంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకోగలుగుతారు. వారు ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోకుండా, వివాహం చేసుకోకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆపలేదు. మరో విషయాన్ని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి. ఉత్తరాఖండ్‌లో జన్మించిన వ్యక్తికి దేశవ్యాప్తంగా తన చట్టం అందుబాటులో ఉంచడం గానీ, వర్తింపచేయడం గానీ చేయలేదు. ఉత్తరాఖండ్లో పుట్టి, వేరే రాష్ట్రంలో నివసిస్తున్న వ్యక్తి అక్కడ వారిని వివాహం చేసుకుని, వేరే వారి పిల్లలను దత్తత తీసుకున్నా, తన వీలునామాను అక్కడ రిజిస్టర్ చేయించినా వాటికి వర్తింపచేయదగిన శాసనం (అప్లికబుల్ లా) ఏది అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉత్తరాఖండ్ చట్టం అమల్లో ఉన్న పార్లమెంటరీ చట్టంతో సంఘర్షిస్తే పార్లమెంటరీ చట్టమే చెల్లుబాటు అవుతుంది. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉమ్మడి పౌరస్మృతిని తీసుకువచ్చినా దాని వెనుక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్నదనేది స్పష్టం. ఎవరూ కొట్టివేయలేని వాస్తవమిది. ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజల ప్రతిస్పందనలను తెలుసుకునేందుకే ఆ చట్టాన్ని తీసుకువచ్చేలా ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని మోదీ సర్కార్ ప్రోత్సహించిందన్నది స్పష్టాతి స్పష్టం. ఊహించిన విధంగానే ఉత్తరాఖండ్ చట్టం ఒక తీవ్ర చర్చను పురిగొల్పింది. ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ యూసీసీ) పై భావనను పరీక్షించేందుకు సమర్థమైన అధికారాలు ఉన్న రాజ్యాంగ సంస్థ లా కమిషన్. 19వ లా కమిషన్ ఆగస్టు 31, 2018న తన నివేదికలో ఇలా అభిప్రాయపడింది : 'యూసీసీని సమకూర్చే చట్టాలను కాక వివక్షను పాటించే, ప్రోత్సహించే చట్టాలను ప్రధానంగా పరిశీలిస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది ప్రస్తుత దశలో తప్పనిసరీ కాదు, వాంఛనీయమూ కాదు'. మొత్తం మీద ఉత్తరాఖండ్ ప్రభుత్వ లక్ష్యం సమాజ జీవితంలో మారుతున్న విలువలు ఆచారాలు, కట్టుబాట్లకు అనుగుణంగా ప్రగతిశీల, ఉదారవాద చట్టాన్ని తీసుకురావడం కాదని విశదమవుతుంది. కేంద్ర హోం మంత్రి మాటల్లో చెప్పాలంటే 'తిరోగామి మతచట్టాల (పర్సనల్ లాస్)ను తొలగించడమే'నని చెప్పి తీరాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధిక సంఖ్యాక వాదాన్ని (మెజారిటేరియనిజం) దృఢంగా ప్రకటించడమే. ఉత్తరాఖండ్ చట్టంలో మూడు భాగాలు ఉన్నాయి. మొదటి భాగం (సెక్షన్లు 4 నుంచి 48 దాకా) 'వివాహం', 'విడాకులు'కు సంబంధించినదిబీ రెండో భాగం (సెక్షన్లు 49 నుంచి 377 దాకా) 'వారసత్వం'కు సంబంధించినదిబీ మూడో భాగం (సెక్షన్లు 378 నుంచి 389 దాకా) 'సహజీవన సంబంధాలు'కు సంబంధించినదిబీ నాల్గవ భాగం ఇతర అంశాలకు సంబంధించిన వివిధ నిబంధనలు. మొదటి భాగంలోని కొన్ని నిబంధనలు స్వాగతింపదగినవి. మారు మనువు, బహు భార్యాత్వాన్ని నిషేధించారు. వివాహ అర్హత వయసు యువతులకు 18, యువకులకు 21 సంవత్సరాలుగా నిర్ణయించారు. వివాహాన్ని తప్పనిసరిగా రిజిస్టర్ చేయించాలి. కొన్ని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమైనవి. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నివసిస్తున్న లేదా వేరే రాష్ట్రంలో జీవిస్తున్న 'రెసిడెంట్ ' (వాస్తవ్యుడు)కు ఈ చట్టం వర్తిస్తుంది. 'వాస్తవ్యుడు'కు చాలా విస్తృత

త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్

మంగళగిరిలో మినీ దుబాయ్!

ముంబైకి దీటుగా ఏర్పాటుకు సన్నాహాలు..

60 ఎకరాల్లో జెమ్స్-జ్యూయలరీ పార్కు

12 వేలమంది స్వర్ణకారులకు ఉపాధి..

లోకేశ్ సొంత ఖర్చులతో గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్

స్వర్ణకారులకు డిజైన్లపై శిక్షణ..

అంతర్జాతీయ ప్రమాణాలతో ఆభరణాల తయారీ

మంగళగిరి : రాష్ట్ర రాజధాని పరిధిలోని మంగళగిరి రూపురేఖలు మారుతున్నాయి. ఇప్పటికే ఎయిమ్స్, ప్రముఖ విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు ఇక్కడ కొలువుదీరాయి. త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దేశంలో నవీముంబైతో పాటు కోల్‌కతా, కోయంబత్తూరు వంటి నగరాల్లో ఇలాంటి జ్యూయలరీ పార్కులున్నాయి. వీటిలో ముంబైలోని జ్యూయలరీ పార్కు వ్యాపార రీత్యా అతిపెద్ద వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతోంది. రూ.50 వేలకోట్ల పెట్టుబడులతో దాదాపు లక్షమందికి ఉపాధి కల్పిస్తోంది. ముంబైలోని జ్యూయలరీ పార్కుకు దీటుగా మంగళగిరిలో అతిపెద్ద జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ పట్టుదలగా ఉన్నారు. లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో గోల్డ్‌హబ్ నిర్మాణానికి వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో స్వర్ణకార వృత్తిదారులు గణనీయంగా ఉండడంతో ఆయన ఎన్నికల సమయంలో ఈ హామీ ఇచ్చారు. స్వర్ణకారులకు చేతినిండా పని ఉండేలా చేయడంతో పాటు ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తగిన చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే ఈ దిశగా కార్యాచరణ మొదలు పెట్టారు.

60 ఎకరాల ఎంపిక

మంగళగిరిలోని తెనాలి రోడ్డు వెంబడి అక్షయపాత్ర భవన సముదాయానికి దక్షిణంగా ఆత్మకూరు ప్రాంత పరిధిలోకి వచ్చే భూముల్లో గోల్డ్‌హబ్ ఏర్పాటు చేయబోతున్నారు. ఆత్మకూరు సర్వే నంబర్లు 133, 134, 135, 136లలో ఉన్న ప్రభుత్వ ఖాళీ, ఎసైన్డ్ భూముల్లో జిల్లా అధికారులు సుమారు 60 ఎకరాలను ఎంపిక చేశారు. రెండు మూడు మాసాలలో జ్యూయలరీ పార్కు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం కావాలని మంత్రి లోకేశ్ ఇప్పటికే ఆదేశించారు. ఇక్కడ ఎక్కువగా ఉన్న చేనేత కార్మికుల కోసం మెగా హ్యాండ్లూమ్ పార్కు, స్వర్ణకార వృత్తిదారుల కోసం జ్యూయలరీ పార్కును ఏకకాలంలో నిర్మించే విధంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం 12 వేలమంది స్వర్ణకార వృత్తిదారులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో జ్యూయలరీ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. తరువాత దీనిని అంచెలంచెలుగా అతిపెద్ద గోల్డ్‌హబ్‌గా అభివృద్ధి చేస్తారు. రాబోయే రోజుల్లో మంగళగిరిలో ఓ మినీ దుబాయ్ ఆవిర్భవించనుంది!

ప్రత్యేకతలు ఏంటంటే...

మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న గోల్డ్‌హబ్‌లో రత్నాలు, బంగారంతో కూడిన ఆభరణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత నైపుణ్యంగా తయారు చేస్తారు. ఈ ఆభరణాలకు తరుగు కూడా చాలా తక్కువస్థాయిలోనే ఉంటుంది. సాధారణంగా వృత్తిదారులు, వ్యాపార సంస్థలు తరుగును పదిశాతంగా లెక్కిస్తుంటాయి. కానీ ఈ పార్కులో కొనుగోలుదారులకు తరుగు దాదాపు మూడు శాతంగా మాత్రమే ఉండే అవకాశముంది. ఇదో పెద్ద వెసులుబాటు కానుంది. ఇక్కడ ముక్కుపుడక నుంచి వడ్రాణం వరకు అన్నిరకాల మోడళ్లలో ఆభరణాలను చాలా తొందరగా తయారు చేయనున్నారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక మిషనరీ అంతా పార్కులో అందుబాటులో ఉంటుంది. ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్‌లతో సహా అవసరమైన సౌకర్యాలన్నీ ఉంటాయి. ఈ జ్యూయలరీ పార్కు నుంచి ఎగుమతులు కూడా అంతర్జాతీయస్థాయిలో ఉంటాయి. రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద పెద్ద జ్యూయలరీ షోరూమ్‌ల నుంచి భారీగా ఆర్డర్లు తీసుకుని సరికొత్త మోడళ్లలో అన్నిరకాల బంగారు, రత్నాలతో కూడిన ఆభరణాలను తయారు చేసి ఇస్తారు. అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా వచ్చే అన్నిరకాల మోడళ్లను ఇక్కడి నిపుణులైన డిజైనర్లు రూపొందిస్తారు.

ఏవేవి ఉంటాయంటే...

ఈ జ్యూయలరీ పార్కులో పరిపాలనా భవనం, హాల్‌మార్కింగ్ సెంటర్, గోల్డ్ వాల్ట్, సర్టిఫికేషన్ సెంటర్, లేజర్ ఎన్‌గ్రేవింగ్ సెంటర్, కో-ఆపరేటివ్ డిస్‌ప్లే సెంటర్, కేడ్‌తో కూడిన డిజైన్ సెంటర్, బిజినెస్ సెంటర్, ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ నోడల్ ఏజెన్సీ, క్లియరింగ్ ఏజెంట్ ఆఫీసెస్, ఫైర్ స్టేషన్, సెక్యూరిటీ భవనం, డిస్పెన్సరీ, నీటి సరఫరా కేంద్రంతో పాటు ట్రీట్‌మెంట్ ప్లాంటు, ఎస్టీపీ, ఈటీపీ, సర్వీస్ బ్లాకు, ఇంటర్నల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, పైపులతో కూడిన గ్యాస్ బ్యాంకు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. అలాగే వివిధ మెగా షోరూమ్‌లకు చెందిన షాపులను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.

స్వర్ణకారులకు శిక్షణ

ఈ జ్యూయలరీ పార్కు కోసం స్వర్ణకారులను ముందుగానే సిద్ధం చేయనున్నారు. మంత్రి లోకేశ్ సొంత ఖర్చులతో ఎల్ఎన్ గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్ పేరిట ఓ సంస్థను స్థాపించి మంగళగిరిలోని స్వర్ణకారులందరికీ ఆధునిక డిజైన్ల తయారీపై శిక్షణ ఇప్పించబోతున్నారు. ఇందుకోసం నగరంలోని గౌతమబుద్ధ రోడ్డులో ఐదు అంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఈ ఫౌండేషన్ కోసం గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, పడవల మహేశ్, మండవ హారికలతో డైరెక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో 77 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 670 మంది స్వర్ణకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. పూర్తి చేసుకున్న వృత్తిదారులకు పని కల్పించే బాధ్యతను కూడా లోకేశ్ వ్యక్తిగతంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ బంగారు నగల షోరూమ్‌ల నుంచి ఆర్డర్లను గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్‌కు ఇప్పించేందుకు ఆయన కృషి చేస్తున్నారు.

పాపం ముర్ము.. పూర్ లేడీ!

రాష్ట్రపతిపై సోనియా వ్యాఖ్యలు.. బడ్జెట్ సమావేశాల వేళ రాజకీయ దుమారం!

రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్ అన్న రాహుల్

ప్రధాని, బీజేపీ నేతల ఆగ్రహం

న్యూఢిల్లీ, : పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలిరోజే రాజకీయ దుమారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదం రేపాయి. రాష్ట్రపతి ప్రసంగంపై ఆమె తన కుమారుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రా హుల్‌గాంధీ, కుమార్తె, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా తో కలిసి మీడియా ఎదుట స్పందించారు. ప్రసంగం సుదీర్ఘంగా ఉందన్నారు. 'పూర్ లేడీ(రాష్ట్రపతి ముర్ము).. బాగా అలసిపోయారు.. పాపం.. ప్రసంగం చదవలేకపోయారు' అని జాలిగొల్పేలా మాట్లాడారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అయింది. 'ప్రసంగం బోరింగ్‌గా ఉందా? నో కామెంట్స్! చెప్పిందే మళ్లీ మళ్లీ చెప్పారు' అని రాహుల్ తన తల్లితో అనడం అందులో వినిపించింది. వీరి వ్యాఖ్యలపై ప్రధాని మోదీ, బీజేపీ సీనియర్ నేతలు విరుచుకుపడ్డారు. ఇవి ముర్ము పరువుకు భంగం కలిగించేవిగా, అవమానకరంగా ఉన్నాయని.. కాంగ్రెస్ అగ్ర నేతల భూస్వామ్య, పెత్తందారీ పోకడకు ఇవి నిదర్శనమని ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిపై తనకున్న చులకన భావాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై రాష్ట్రపతిభవన్ కూడా స్పందించింది. సోనియా, రాహుల్ వ్యాఖ్యలను ఖండించింది.

దురహంకారం బట్టబయలు: ప్రధాని

ప్రధాని మోదీ ఢిల్లీలో జరిగిన ఓ ర్యాలీలో తాజా అంశంపై స్పందించారు. సోనియాను తీవ్రంగా విమర్శించారు. ఆమె వ్యాఖ్యలు పేదలు, గిరిజనులను అవమానించేవిగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రథమ కుటుంబం దురంహంకారం ఇవాళ పూర్తిగా బట్టబయలైందని, దేశానికి తామే యజమానులమని ఈ కాంగ్రెస్ నేతలు భావిస్తుంటారని దుయ్యబట్టారు. 'రాష్ట్రపతి తన మాతృభాష ఒడియాలాగా హిందీలో మాట్లాడలేకపోయినా.. పార్లమెంటులో స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. కాంగ్రెస్ నేతలు ఆ ప్రసంగంపై వ్యాఖ్యలు చేసి ఆమెను చిన్నబుచ్చారు. ఆ పార్టీ రాచకుటుంబం మరింత లోతుకు దిగజారింది. ఇది దేశంలోని 10 కోట్ల మంది గిరిజన సోదర సోదరీమణులకు అవమానం. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి పేదవాడికీ అవమానం' అని వ్యాఖ్యానించారు. భారత ఆర్థికాభివృద్ధి, రైతు సంక్షేమం, మెట్రో ప్రాజెక్టులు, క్రీడాకారుల గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారని.. కాంగ్రెస్ రాచకుటుంబానికి అది కూడా విసుగుపుట్టించిందని.. అర్బన్ నక్సల్స్ మాటలైతే వారికి బాగా ఆసక్తికరంగా ఉంటాయని విమర్శించారు. కాంగ్రెసకు ఎప్పుడూ అణగారిన వర్గాల అభ్యున్నతి పట్టదని ఆయన చెప్పారు.

ఆ వ్యాఖ్యలు సముచితం కాదు రాష్ట్రపతి భవన్

సోనియా, రాహుల్ వ్యాఖ్యలపై రాష్ట్రపతి భవన్ కూడా స్పందించింది. రాష్ట్రపతి పట్ల కాంగ్రెస్ నేతల మాటలు సముచితం కాదని.. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి గౌరవాన్ని దెబ్బతీశారని, ఇవి ఆమోదయోగ్యం కావని ఓ ప్రకటనలో పేర్కొంది. హిందీవంటి భారతీయ భాషల యాసల గురించి తెలియనట్లు కనిపిస్తోందని, అందుకే తప్పుడు అభిప్రాయం ఏర్పడినట్లు భావిస్తున్నామని తెలిపింది. 'ఏది ఏమైనా అలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరం.. పూర్తిగా నివారించాల్సినవి. ప్రసంగం ముగిసేటప్పటికి రాష్ట్రపతి బాగా అలసిపోయారని.. మాట్లాడలేకపోయారని సదరు కాంగ్రెస్ నేతలు అన్నారు. వీటిలో ఏ మాత్రం నిజం లేదని రాష్ట్రపతి భవన్ స్పష్టం చేయదలచింది. ప్రసంగించేటప్పుడు ఏ దశలోనూ రాష్ట్రపతి అలసిపోలేదు. పైగా అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల గురించి మాట్లాడడం అలుపు కలిగించదని రాష్ట్రపతి విశ్వసిస్తున్నారు' అని పేర్కొంది.

అమ్మకు దురుద్దేశం లేదు: ప్రియాంక

తన తల్లికి రాష్ట్రపతి పట్ల అగౌరవం లేదని, ఆమె వ్యాఖ్యల వెనుక దురుద్దేశం లేదని ప్రియాంక అన్నారు. మోదీ, బీజేపీ నేతలు, కేంద్రమంత్రులతో పాటు రాష్ట్రపతి భవన్ కూడా తీవ్రంగా స్పందించడంతో ఆమె మీడియా వక్రీకరించిందని ఆరోపించారు. ఆమె విలేకరులతో మాట్లాడారు. 'నా తల్లి 78 ఏళ్ల వృద్ధురాలు. రాష్ట్రపతి ఇంత సుదీర్ఘ ప్రసంగం చదివి అలిసిపోయినట్లు కనిపించారంటూ జాలిపడ్డారు. రాష్ట్రపతి అంటే ఆమెకు అత్యున్నత గౌరవముంది. ఈ అంశాన్ని మీడియా వక్రీకరించడం దురదృష్టకరం' అని అన్నారు. కాగా, సోనియా లక్ష్యంగా బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖండించారు. ఆర్థిక సర్వే మోదీ ప్రభుత్వానికి సత్యాన్ని చూపించిందని.. అయితే దేశ ఆర్థిక దుస్థితిని కప్పిపుచ్చడానికి బీజేపీ నాయకులు, ఓ వర్గం మీడియా.. సోనియా వాడిన పదాలను వక్రీకరిస్తున్నారని 'ఎక్స్'లో ఆరోపించారు.

భూస్వామ్య మనస్తత్వం: నడ్డా

సోనియా వ్యాఖ్యలు చాలా అగౌరవంగా ఉన్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా విమర్శించారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిపై కాంగ్రెసకున్న అగౌరవాన్ని ఇది చాటిందన్నారు. ఇలాంటివి జరగడం ఇదే మొదటిసారి కాదని చెప్పారు. దేశం కోసం, సమాజం కోసం విస్తృతంగా ద్రౌపది ముర్ము కృషిచేశారని.. గిరిజన మహిళ అయిన మన రాష్ట్రపతి బలహీనురాలు కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు స్పష్టంచేశారు. ఆమెను బలహీనురాలిగా చూపేందుకు చేసే ప్రయత్నాలను బీజేపీ సహించదన్నారు. కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోనియా, రాహుల్ వ్యా ఖ్యలు రాష్ట్రపతికి తీరని అవమానమని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా కాంగ్రెస్ అంగీకరించలేకపోతోందని బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ ధ్వజమెత్తారు. ముర్ము ఆదివాసీ కుటుంబానికి చెందినవారని, విమర్శించడ సరికాదన్నారు.

తగ్గనున్న పసిడి ధర! వెండి మాత్రం పైపైకి

ఈ సంవత్సరం బులియన్ మార్కెట్ ధరలు మిశ్రమంగా ఉంటాయని ఆర్థిక సర్వే అంచనా. పసిడి ధర తగ్గినా, వెండి ధర మాత్రం మరింత కొండెక్కుతుందని స్పష్టం చేసింది. ఒక్క వెండి తప్ప మిగతా లోహాలు, ఖనిజాల ధరలు కూడా ఈ సంవత్సరం దిగొస్తాయని అంచనా వేసింది. రష్యా చమురు ఎగుమతులపై ఎన్ని ఆంక్షలు విధించినా ఈ సంవత్సరం ముడి చమురు ధరల పతనం తప్పదని స్పష్టం చేసింది. అయితే సహజ వాయువు ధర మాత్రం కొద్దిగా పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇనుప ఖనిజం, జింక్ ధరల పతనం ఈ సంవత్సరం ఖనిజాలు, లోహాల మార్కెట్‌ను దెబ్బతీసే అవకాశం ఉందని తెలిపింది. చమురు, బంగారం ధరల తగ్గుదల ఈ సంవత్సరం మన ఆర్థిక వ్యవస్థకు కలిసి రానుందని సర్వే పేర్కొంది.

అధిక ద్రవ్యీకరణతో అనర్థమే

ప్రజల పొదుపులో ఎక్కువ భాగం స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, రుణ పత్రాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడులుగా మారడంపైనా ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. ద్రవ్యీకరణ పెట్టుబడులుగా భావించే ఈ స్పెక్యులేషన్ పెట్టుబడులు ఒక స్థాయికి మించి పెరిగితే ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి గానీ, వ్యక్తుల ఆర్థిక స్థిరత్వానిగానీ ఏ మాత్రం మంచిది కావని స్పష్టం చేసింది. అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే ఈ లోపాలు కనిపిస్తున్న విషయాన్ని గుర్తు చేసింది.



మనలాంటి వర్ధమాన దేశాలకు ఇది మరింత ప్రమాదకరమని హెచ్చరించింది.

సమిష్టి కృషితోనే 'తయారీ' హబ్

తయారీ రంగంలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నాలపైనా ఆర్థిక సర్వే ఘాటు వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, పరిశోధన, అభివృద్ధి సంస్థలు, ఆర్థిక సంస్థలు చేతులు కలిపితే తప్ప.. ఈ లక్ష్య సాధన సాధ్యం కాదని స్పష్టం చేసింది. ప్రస్తుతం చైనా తన భారీ ఉత్పత్తి సామర్థ్యంతో ప్రపంచ దేశాలను ముంచెత్తుతోంది. ఈ దెబ్బకు తట్టుకోలేక భారత్‌తో సహా అనేక దేశాల పరిశ్రమలు విలవిలలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక సర్వే చేసిన ఈ హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

సూపర్ సిక్స్ అమలు చేయకుండా
చంద్రబాబు సరికొత్త నాటకం

మాజీ ఎమ్మెల్యే – బొత్స అప్పలనరసయ్య

: గజపతినగరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు, మరో సరికొత్త నాటకానికి తెర తీశారని తాజా మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నర్సయ్య విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ, ఈ పరిస్థితుల్లో సూపర్ సిక్స్ అమలు చేయలేమంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులెత్తేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చినప్పుడు చంద్రబాబు నాయుడుకు ఇవేవీ గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నించారు. అధికారంలోనికి రావడం కోసం మరోసారి రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నాయుడు నయవంచనకు గురిచేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడుకు ఇవేమీ కొత్త కాదని, ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తడన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే వరకు తమ పార్టీ ప్రజల పక్షాన మద్దతుగా పోరాటాలు సాగిస్తుందని అన్నారు. చంద్రబాబు లా జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్య పెట్టే హామీలు ఇచ్చి ఉంటే ,తామే అధికారంలో ఉండే వాళ్ళమని వివరించారు. తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి ఆచరణ సాధ్యమైన హామీ ఇవ్వడం మాత్రమే తెలుసన్నారు. గత తమ 5 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి చూపమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ కి అతిగతి లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులను నట్టేట ముంచాడన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన జనసేన, బిజెపి ఇప్పుడు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు , జడ్పిటిసి గార తౌడు, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, పిఎస్ఎన్ మూర్తి, రేగ సురేష్ , శిర రమణ, కర్రి రామనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సనపల ఆధ్వర్యంలో
ఘనంగా వాసుపల్లి జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : : వైకాపా జిల్లా బీసీ అధ్యక్షులు సనపల ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. వాసుపల్లి గణేష్ కుమార్ కేక్ కటింగ్ చేసి సనపల భరత్ కి తినిపించారు. అనంతరం దక్షిణ వైసీపీ శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సనపల భరత్ మాట్లాడుతూ దక్షిణ ప్రజల ఆపద్బాంధవుడు, నేతలకు కార్యకర్తలకు అండగా.. అన్నగా నిలిచే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ముందుగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన అధికారంలోకి మళ్లీ రావాలని కోరుకుంటున్న ప్రజల ఆకాంక్ష నెరవేరాలన్నారు. నిరంతరం ప్రజలతోనే ఉంటూ ప్రజలకు సేవ చేసే వాసుపల్లి గణేష్ కుమార్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని సనపల భరత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకల భక్తుల ప్రసాదరావు 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 33 వార్డ్ అధ్యక్షులు ఎమ్ రమేష్, 42 వార్డ్ అధ్యక్షులు బీసెట్టి ప్రసాద్, 39 వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, దక్షిణ నియోజకవర్గం వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బెవర మహేష్, ఆకుల శ్యామ్, సూర్య, కంటుమిచ్చు సాగర్ శివ పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో
డీఆర్డీఏ ఇన్చార్జ్ పిడి సమీక్ష సమావేశం

పాచిపెంట మన్యం జిల్లా. 31/01/24 తేదిన మన్యం జిల్లా వెలుగు ఇన్ ఛార్జ్ పిడి. వై సత్యం నాయుడు పాచిపెంట వెలుగు కార్యాలయంలో సీసీ లకు, లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రధానంగా మండలంలో ఉన్న 7 వన్ దన్ వికాస కేంద్రాలు లు ద్వారా చింత పండు, జీడి పిక్కలు కోనులుగోలు చేయాలని తెలియజేశారు. కొత్త అప్పులు మంజూరు చేయాలని, అప్పు వసూళ్లు కూడా 100 శాతం ఉండాలని, వచ్చే నెల 10 తేది లోగా అన్ని కట్టించాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏసి శివున్నయుడు అప్పారావు పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు

మంత్రి – కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం : వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అది వారికి తగదని రాష్ట్ర సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రతిపక్ష వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేందుకు సమయం పడుతుందని అన్నారు. అంతవరకు ప్రతిపక్ష వైకాపా నాయకులు ఆగలేకపోతున్నారని, తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఏడు నెలల కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయలేక పోయిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం 2000 పింఛన్ ను 3000 రూపాయలు చేసేందుకు ఐదు సంవత్సరాల కాలం పట్టిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3000 పింఛన్ 4000 రూపాయలు చేసిందన్నారు. అలాగే 3000 రూపాయల వికలాంగులు పించను 6000 రూపాయలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిది అన్నారు. ప్రజలకు నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అందిస్తున్నామని, గత ప్రభుత్వం నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలను గుల్ల చేస్తుందన్నారు. చిత్త శుద్ధితో పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్ ,గంట్యాడ శ్రీదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పీవీవి గోపాల్రాజు, వైకుంఠం ప్రదీప్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కర్ నాయుడు, కోరాడ కృష్ణ ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ అచిరకాలంలో లో తన విస్తృతమైన సేవా కార్యక్రమాల తో యలమంచి ఉదయ్ కిరణ్ అనే యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పరిణామం చెంది ప్రభంజనం లా ప్రజలలో ఉంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్న యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదినం గురువారం ఉదయం నుండి వివిధ సేవా కార్యక్రమాల తో అభిమానులు, యలమంచి టీం సభ్యులు పాల్గొని ఆపన్నులకు, అనాధ ఆశ్రమంలో లో ఉన్న వృద్ధులకు అన్న దానాలు, ఆలయంలో ప్రత్యేక పూజలు ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ప్రముఖ నాయకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. సాయంత్రం మియాపూర్ డివిజన్ లో ఎస్ ఆర్ ఎస్టేట్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమముకు అశేషంగా తరలి వచ్చారు. మొదటగా ఎం.బి.సీ చైర్మెన్ జెరిపేట్ జైపాల్ హాజరై ఉదయ్ కిరణ్ ను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ లు భారీ కేక్ కట్ చేయించి పార్టీ శ్రేణులు గజమాల తో సన్మానం చేశారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజ సేవలు అందించిన ఉదయ్ కిరణ్ నేడు కాంగ్రెస్ పార్టీ మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ గా ఉంటూ అచిరకాలంలో అందరి దృష్టి తనపై పడేలా పలు సామాజిక కార్యక్రమాలు చేయడం సామాన్యమైన విషయం కాదని సంపద అందరికీ ఉంటుంది కానీ సమాజానికి ఇవ్వడానికి ఆ దాతృత్వ గుణం, ధైర్యం కొందరికే ఉంటుందని అది ఉన్న ఉదయ్ కిరణ్ ను అభినందిస్తూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ లక్ష్యం కోసం అవిశ్రాంతంగా ముందుకు సాగాలని రాజకీయ ఎదుగుదల కీ వెన్ను దన్ను గా ఉంటామని తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఉదయ్ కిరణ్ ఎం.టెక్ లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యాధికులు సామజిక స్పృహ ఉన్న యువకుడు అతని ఆలోచనలను గమనించి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా నియామకం అయిన కొన్ని నెలల వ్యవధిలో డివిజన్ లో ఒక ప్రభంజనం సృష్టించిన తీరు అభినందనీయం అని వారికి వారి సేవలను తప్పక పార్టీ గుర్తించి సముచితరీతిలో పార్టీ అవకాశాలు కల్పిస్తోంది అని ఆయన తెలుపుతూ యువ కాంగ్రెస్ నేత ఉదయ్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యలమంచి ఉదయ్ కిరణ్ లాంటి విద్యావంతులు ,యువకుడు ఈ తరం రాజకీయాలకి అవసరమని తెలిపారు. ఉదయ్ కిరణ్ చాలా ధైర్య శాలి, డైనమిక్ లీడర్ అని కొనియాడారు,మున్ముందు ఆయన చేసే పార్టీ కార్యక్రమాలకి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియచేసారు.వివిధ రాజకీయ పార్టీల కి చెందిన సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో అశేష జనం పాల్గొనడం విశేషం.యలమంచి ఉదయ్ కిరణ్ సేవా కార్యక్రమాలని గుర్తించి ప్రెస్ వింగ్స్ క్లబ్ వాళ్ళు బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు ని అతిథుల సమక్షంలో అందించారు.

సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టీ కొండలరావు

జియ్యమ్మవలస : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ సబ్ డివిజన్ పెదమేరంగి గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాన్ని పరిశీలించారు విధులు సక్రమంగా నిర్వహించాలని సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు రిజిస్టర్లను పరిశీలించారు ఏ ఏ సమస్యలు ఎక్కువగా సచివాలయానికి వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందవలసిన సేవలను మరింత విస్తృతంగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలి అన్నారు. సచివాలయానికి వచ్చే ఫిర్యాదు ధరలు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అలాగే పెదమేరింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలు పరిశుభ్రత గురించి చర్చించడం జరిగింది. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు అన్నము సాంబార్ తోటకూర పప్పు టీ. కొండలరావుతోపాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రమేష్. రుచి చూశారు భోజనం మంచిగా ఉందని ఆయన అన్నారు. అలాగే మెనూ ప్రకారం పిల్లలకి భోజనం పెట్టాలని ఆయన అన్నారు. పిల్లలు రిజిస్టార్ చెక్ చేశారు స్కూలు మొత్తం పిల్లలు 229 మంది గాను ఈరోజు 187 మంది పిల్లలు హాజరైనట్టుగా ఆయన చెప్పారు. స్కూలు వాతావరణం టాయిలెట్లు పరుగుదొడ్లు గార్డెన్ చెక్ చేశారు. జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయురాలు పి. పార్వతి మా స్కూల్ కి ఒక యాండల్ బోరు మంజూరు చేయాలని ఆమె కోరారు. దీనిపై స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి. మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అలాగే ఏఎన్ఎం. ను ఎం. ఎల్ హెచ్ పి.కు పిల్లలు ఆరోగ్య విషయం అడిగారు ఒక అమ్మాయికి సికిల్ సెల్ అనీమియా ఉందని ఆ పాప ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తున్నాం. చెప్పారు.అనిమిక్ అడాల్సెంట్ గర్ల్స్ ఎవరైనా ఉన్నారా అని అడిగారు స్కూల్ పిల్లలు హెచ్ .బి .రిపోర్ట్ అడిగి తెలుసుకున్నారు .అలాగే అంగన్వాడి వన్ .టూ సెంటర్లను సందర్శించారు అక్కడ పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాలు గుడ్లు అన్నం చక్రముగా అందిస్తున్నారని ఆయన సంతోషించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రమేష్. ప్రధాన ఉపాధ్యాయురాలు. పి పార్వతి. పాల్గొన్నారు.

తేజ న్యూస్ టీవీ నూతన
సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి :కొండాపూర్ ఆర్ టీ ఎ కిరణ్ కుమార్ చేతులమీదుగా తేజ న్యూస్ టీవి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ టి ఎ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మీడియా రంగంలో ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలపై ఎన్నో వార్త కథనాలతో తేజ న్యూస్ టీవి అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిందని నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి మంచి ప్రాధాన్యత కలిగినటువంటి తేజ న్యూస్ టీవి అని అన్నారు.తేజ న్యూస్ టీవి యజమాన్యానికి, పనిచేసే విలేకరులందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న తేజ న్యూస్ టీవి రిపోర్టర్ కర్ర బాబు, నేటి వాస్తవాలు రిపోర్టర్ అశోక్ పాల్గొన్నారు.

గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు
వెనక్కి తీసుకోవాలని గిరిజనులను ఆందోళన

:పాచిపెంట మంజూరు.. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాక్యలు గిరిజనుల కించపరిచే విధంగా మాట్లాడటం సరైనది కాదని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు. రామయ్య గౌరవ అధ్యక్షులు సీనియర్ గిరిజన సంఘం నాయకులు సూక్రు అప్పలస్వామి ఆధ్వర్యంలో పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జర్నీ రామయ్య సూకురు అప్పలస్వామి మాట్లాడుతూ విశాఖ జిల్లా వేదికగా జరిగిన టూరిస్ట్ సదస్సు సందర్భంగా శాసనసభ పతిగౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వన్ బై సెవెన్ కి చట్టాన్ని సవరించాలని దీని వలన ఎటువంటి ఉపయోగం లేదని మాట్లాడటం సరి అయింది కాదని ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న వన్ బై సెవెన్టీ చట్టం వీసా చట్టాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని జీవో నెంబర్ త్రీని పునరుద్ధరణ చేసి గిరిజనులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్నటువంటి చట్టాల పట్ల ఎటువంటి అవగాహన లేకుండా స్పీకర్ మాట్లాడం సరైనది కాదని అన్నారు. గిరిజన చట్టాలను ఉల్లంఘించి కార్పొరేట్లకు అటవీ సంపదను దోచిపెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలో భాగంగా ఈ విధంగా మాట్లాడారని అన్నారు. జీవో నెంబర్ త్రీ ని వెంటనే పునరుద్ధరణ చేయాలని ప్రతిపక్షంగా ఉండేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని భవిష్యత్తులో గిరిజన హక్కులను కాలరేస్తే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర కళ్యాణ్ పోతయ్య వీరికి మద్దతుగా ఆటో కార్మిక సంఘం నాయకులు రైతు సంఘం నాయకుడు బి గౌర్నాయుడు సిఐటియు నాయకులు చింత పోలిరాజు కోరాడ ఈశ్వరరావు మద్దతు తెలిపారు.

బీభత్సం సృష్టించిన అడవి ఏనుగులు

జియ్యమ్మ వలస : జియ్యమ్మ వలస మండలం పెదమేరింగి ఆంజనేయస్వామి కాలనీలో రైస్ మిల్లి లో గురువారం అర్ధరాత్రి అడివి ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించావి మిల్లీలోకి ప్రవేశించి కిటికీలు తలుపులు ధ్వంసం చేసావే. ఆడించడానికి ఉంచిన ధాన్యాన్ని కావలసిన అంత తినేసిఅలాగే చల్లా చదలు చేసావి. వెళ్లిపోయావి తెల్లవారి రైస్ మిల్లి యజమాని దాసరి అజయ్ కుమార్ వచ్చి చూసినప్పటికీ చల్లా చెదరైన బియ్యాన్ని ధాన్యాన్ని చూసి లబోదిబోమన్నాడు. ఏనుగులు వల్ల ఇలా జరగడం ఐదోసారని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉంటే ఆ రైస్ మిల్లి పక్కనే ఆంజనేయస్వామి కాలనీ ఉంది వాళ్లు అందరూ చాలా భయపడిపోయారని ఆయన చెప్పారు ఇప్పటికైనా ఏనుగులుని ఎక్కడికైనా తరలించాలని ఈ ప్రాంతాన్ని రైతులుని రక్షించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నాకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ప్రాధాయపడ్డారు. అలాగే జంక్షన్ లో అరటి పళ్ళు దుకాణాన్ని ఏనుగులు పాడు చేశావే.

మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాజకీయ
వేధింపులు మాను కోవాలని సిఐటియు నాయకులు

: పాచిపెంట మన్యం జిల్లా.. మధ్యాహ్నం భోజనం కార్మికుల పట్ల రాజకీయ వేధింపులు మానుకోవాలని సిఐటియు నాయకులు కొరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ పాచిపెంట హైస్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాలు వారి సేవలను గుర్తించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పాచిపెంట మండల కేంద్రం జడ్పీహెచ్ స్కూల్ మధ్యాహ్న భోజన కార్మికులు వంటలను పరిశీలించిన సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు డివైఎఫ్ఐ నాయకులు దుగ్గివలస ప్రదీప్ కుమార్ మరియు స్థానికులు పాచిపెంట రాంబాబు పిన్నింటి సాయికుమార్ వెంపటాపు శ్రీను తదితరులు తో కలిసి పత్రికా విలేకరులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను అనేక కారణాలు చూపిస్తూ ఎలాగైనా తొలగించాలని రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నారని మంచి భోజనాన్ని పిల్లలకి అందిస్తూ సేవలందిస్తున్నటువంటి వారిని తొలగించేందుకు ప్రయత్నం చేయడం సరైనది కాదని జిల్లా ఉన్నత అధికారులు వచ్చిన సందర్భంగా కూడా భోజనాలు బాగున్నాయని నివేదికలు అందించిన రాజకీయంగా కక్ష సాధింపు చర్యలు చేపట్టి ఎలాగైనా తొలగించేందుకు ప్రయత్నం చేయడం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. హైస్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఏడుగురు మధ్యాహ్న భోజన కార్మిక మహిళలు సేవలు అందిస్తున్నప్పటికీ వారి చాలీచాలని వేతనాలు తో ఇబ్బంది పడుతూ వచ్చిన తక్కువ వేతనాలతో బతుకీడుస్తున్నారని జిల్లావ్యాప్తంగా రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను అకారణంగా తొలగించేందుకు ప్రయత్నం చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో
మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు.

విజయనగరం : మాదకద్రవ్యాల వినియోగం, రాగింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై అవగాహన పెంచేందుకు విజయనగరం ఒకటవ పట్టణ పోలీస్ సిబ్బంది మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య డిగ్రీ %డ% పీజీ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన శ్రీ. శ్రీనివాస గారు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన మరియు న్యాయపరమైన దుష్పరిణామాలను వివరించి విద్యార్థులతో మాదక ద్రవ్యాల నియంత్రణ పై ప్రతిజ్ఞ చేయించారు. , రాగింగ్ అక్రమ చర్యగా పరిగణించబడుతుందని, దీనికి పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటి పరిణామాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఇప్పుడు పెరుగుతున్న రోడ్డుప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్న ఆవశ్యకతను పోలీస్ అధికారులు వివరించారు. ముఖ్యంగా, మద్యం తాగి వాహనం నడపడం తీవ్రంగా నేరమైనదని, ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాదు, సమాజానికి కూడా పెను ప్రమాదాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లి తండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న ఆశలను తీర్చాలని దాని కోసం ఒక లక్ష్యం పెట్టుకొని అది నెరవేరేవరకు కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విజయనగరం ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ. గణేష్ గారు వారి సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, సమాజానికి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com